# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 8 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 18 | వెల: రూ.7 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పవన్ కల్యాణ్ చొరవ..



### ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ!

**అమరావతి, అక్టోబర్ 7 (నినాదం):** ఉప్పాడ తీర ప్రాంతంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కంపెనీల నుంచి వచ్చే పొల్యూషన్ వల్ల మత్స్య సంపద దొరకడం లేదని, దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని గత నెల 23, 24 తేదీలలో మత్స్యకారులు భారీ ఆందోళన నిర్వహించారు. అక్టోబర్ 10లోపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చి సమస్యకు పరిష్కారం చూపాలని డెడ్ లైన్ ..మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ?

**ఇంకా నిర్ణయం తీసుకోని సీఎం చంద్రబాబు!**

### ఉండవల్లిలో తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం



**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తేదీ రావడంతో పార్టీలన్నీ తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీ కూడా ఈ బైపోల్స్‌పై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే తెలంగాణ టీడీపీ నేతలు.. చంద్రబాబుతో సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.**

**అమరావతి, అక్టోబర్ 7 (నినాదం):** జూబ్లీహిల్స్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలని ఈ భేటీలో కూలంకషంగా చర్చించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేయాలా లేక వేరే పార్టీకి మద్దతు ఇవ్వాలా అనేదానిపై సమాలోచనలు జరిపారు. ఇక టీడీపీతో పొత్తు పెట్టుకునేందుకు బీజేపీ ఆసక్తిచూపించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఏపీలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ.. తెలంగాణలో మాత్రం రోజురోజుకూ ప్రాభవాన్ని కోల్పోతోంది. అడపాదడపా ఏదో ఒక ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను దింపినా.. ఘోర పరాభవాలే ఎదురవుతున్నాయి. అయితే 2018లో కాంగ్రెస్ పార్టీతో కలిసి తెలుగుదేశం మహా కూటమి పేరుతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినా.. ఘోర పరాజయమే చవిచూసింది. ఈ క్రమంలోనే పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై దృష్టి సారించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.. అవకాశం వచ్చిన ప్రతీసారి తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నా.. అవి ఫలించడం లేదు. హైకమాండ్ పట్టించుకోకపోవడంతో.. తెలంగాణలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఇతర పార్టీల్లో చేరిపోయారు. ఇంకా ఉన్న కొందరు నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో.. తెలుగుదేశం పార్టీ అలర్ట్ అయింది. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అనేది తేల్చుకునేందుకు పార్టీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యేందుకు ..మిగతా 2లో

## ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

### ప్రభుత్వ రంగంలో వైద్య విద్య అందకుండా చేసే కుట్ర

- 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తా
- అక్టోబరు 10 నుంచి నవంబర్ 22 వరకూ రచ్చబండ
- ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరణ
- వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ వెల్లడి



**అమరావతి, అక్టోబర్ 7 (నినాదం):** ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ ..మిగతా 2లో

## జగన్ పర్యటనకు అనుమతి లేదు

**విశాఖలో ఆ రోజు క్రికెట్ మ్యాచ్ ఉంది: సీపీ శంఖబ్రత బాగ్చి**

- మ్యాచ్ బందోబస్తు కారణంగా సిబ్బంది కొరత అని వెల్లడి
- జగన్ పర్యటనతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆందోళన
- ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమతి నిరాకరణ
- ఈ విషయాన్ని వైసీపీకి లేఖ ద్వారా తెలియజేసిన పోలీసులు

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు.



2

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### ప్రకటించిన నోబెల్ కమిటీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (నినాదం):** ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డును సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకోనున్నారు. ఇప్పటికే ..మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

**పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్**

**తగు చర్యలు తీసుకోవాలసి ఈసీని ఆదేశించిన హైకోర్టు**



**హైదరాబాద్, అక్టోబర్ 7 (నినాదం):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ ..మిగతా 2లో

## 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

### ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్



**నంద్యాల, అక్టోబర్ 7 (నినాదం):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ ..మిగతా 2లో



## పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

### 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, అక్టోబర్ 7 (నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ..మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

### మంత్రులు అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

**అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ**



**బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు.**

**హైదరాబాద్, అక్టోబర్ 7 (నినాదం):** బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి ..మిగతా 2లో

## విజన్ 2047 కాదు... హాస్టళ్లు బాగుచేయండి

### కురుపాం ఘటన నేపథ్యంలో వైఎస్ షర్మిల విమర్శలు

- సుదూర లక్ష్యాల కన్నా, హాస్టళ్ల తక్షణ సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు
- 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027' ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రెండేళ్లలో వసతులు కల్పించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరిక



**అమరావతి, అక్టోబర్ 7 (నినాదం):** కురుపాంలోని గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటనప నేపథ్యంలో... కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. 22 ఏళ్ల తర్వాత రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పడం కన్నా, ప్రస్తుతం సంక్షేమ హాస్టళ్లలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై ..మిగతా 2లో



2

## ఘనంగా ప్రారంభమైన పైడితల్లి సిరిమానోత్సవం

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు.



# జగన్ పర్యటనకు అనుమతి లేదు

**అమరావతి, అక్టోబర్ 7 (నినాదం):** జగన్ రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని తొలుత ప్రణాళిక వేసుకున్నట్లు వైసీపీ నేతలు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, సరిగ్గా అదే రోజు (అక్టోబర్ 9న) విశాఖలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనుందని సీపీ వివరించారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, వారి భద్రత కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను బందోబస్తుకు కేటాయించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ నేపథ్యంలో, జగన్ పర్యటనకు అదనపు భద్రత కల్పించడం కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ర్యాలీగా తరలివస్తే నగరంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేమని నిర్ణయించుకున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని వైసీపీ నేతలకు అధికారికంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

జగన్ ఈ నెల 9న అనకాపల్లి మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని సందర్శించాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రోడ్డు మార్గంలో అనుమతి ఇవ్వలేమని, జగన్ హెలికాప్టర్ లో వెళ్లాలని జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ పర్యటన కోసం జగన్ విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ్నించి రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని షెడ్యూల్ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో, విశాఖ వచ్చేందుకు అనుమతి ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేయడం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

మొదటి పేజీ తరువాయి...

తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

## పవన్ కల్యాణ్ చొరవ..

మొదటి పేజీ తరువాయి...



పెట్టారు. అప్పటివరకు వేటకు వెళ్ళమని మత్స్యకారులు క్లారిటీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది. కమిటీలో ఇండస్ట్రీస్, మత్స్యశాఖ కమిషనర్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉన్నారు. వారితో పాటు మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన సభ్యులు కూడా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది. మత్స్యకారులు మాత్రం పవన్ కళ్యాణ్ వచ్చి తీరాలని అంటున్నారు. మరోవైపు మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ ధన్యవాదాలు తెలిపారు.

## విజన్ 2047 కాదు... హాస్టళ్లు బాగుచేయండి

మొదటి పేజీ తరువాయి...

తక్షణం దృష్టి సారించాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు 2047 విజన్‌తో ఏం ప్రయోజనం? వారి సమస్యలు పరిష్కరించకుండా సుదూర భవిష్యత్తు గురించి మాట్లాడటం సరికాదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027'ను ప్రకటించి, రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హాస్టళ్లలో పరిస్థితులను చక్కదిద్దకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని షర్మిల హెచ్చరించారు. ఈ ఆందోళనలో భాగంగా తాము అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

కురుపాంలో జరిగినటువంటి భాధాకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు, హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.

## 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

మొదటి పేజీ తరువాయి...



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.

# ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

మొదటి పేజీ తరువాయి...

12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు రోడెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు.

'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన



కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్‌ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి.

మనం ఉన్నప్పుడే 2023-24లోనే కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. మరో రెండు కాలేజీలు క్లాసులకు అందుబాటులోకి తెచ్చాం. తద్వారా 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పులివెందులోల 50 సీట్లు ఔఓఅ ఇస్తే.. వద్దని చంద్రబాబు లెటర్ రాశాడు. మన హయాంలోనే అవసరమైన నిధులకు టై అప్ చేశాం. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సేకరిస్తున్నాడు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాలకోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పైడితల్లి సిరిమానోత్సవం

**విజయనగరం, అక్టోబర్ 7 (నినాదం):** చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం ఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ అమ్మవారి సిరిమాను ముందుకు సాగుతోంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు.

**సిరిమానోత్సవంలో స్వల్ప అపశ్రుతి**

పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కూర్చున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది.

# రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన

**ఎవరు ఆపుతారో చూస్తాం**


**పోలీసులు భద్రత ఇవ్వకుంటే కార్యకర్తలు వస్తారు**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరిక**



**అనకాపల్లి, అక్టోబర్ 7 (నినాదం):** రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎవరు అవుతారో చూస్తాం. రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన సాగి తీరుతుందన్నారు. మీరు సెక్యూరిటీ ఇవ్వలేకపోతే జగన్మోహన్ రెడ్డిని కాపాడుకునే బాధ్యత వైసీపీ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. హెలికాప్టర్ కోసం పర్మిషన్ పెడితే పరిశీలిస్తామని పోలీసులు చెప్పడంపై నాకు వ్యక్తిగతంగా అనుమానాలు ఉన్నాయి. ముందు లేని అనుమతులు ఇప్పుడు ఎందుకు ఇస్తాం అంటున్నారు అనేది మా డౌట్. పోలీసులు ప్రేమలేఖలు రాయడం మానేసి జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తే సహకరిస్తాం. మెడికల్ కాలేజ్ గురించి వక్ర వ్యాఖ్యలు చేస్తున్న తాగుబోతులు, తిరుగుబోతు పెద్దలకు జగన్ గట్టిగా సమాధానం చెబుతారు' అని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 9వ తేదీన వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి మాకవరపాలెం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. విశాఖ నుంచి మాకవరపాలెం మెడికల్ కళాశాల వరకు వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో రోడ్డు మార్గాన వెళ్లేందుకు అనుమతి ఎస్పీ తుహీన్ సిన్హా ఇవ్వలేదు. హెలికాప్టర్ ద్వారా వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తాం అని, మాకవరపాలెంలో హెలీపాడ్ ఏర్పాటు చేసేందుకు ఎటువంటి ఇబ్బంది లేదు అని ఎస్పీ అంటున్నారు. ఎస్పీ తుహీన్ సిన్హా ప్రకటనపై వైసీపీ స్పందించింది. అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్ జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ?



మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ తెలుగుదేశం నేతలు.. ఉండవల్లిలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుని.. సమావేశం అయ్యారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికతోపాటు.. తెలంగాణలో స్థానిక ఎన్నికలపైనా తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు చర్చలు జరిపారు. నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ బైపోల్స్ జరగనుండగా.. అక్కడ టీడీపీకి కొంత క్యాడర్ ఉండటంతో ఏం చేయాలి అనేదానిపై సమాలోచనలు జరుపుతున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలా.. లేదంటే ఇతరులకు మద్దతు ఇవ్వాలా అనేదానిపై చర్చలు జరిపారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక





చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

## బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి...

నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో



మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

**వైసీపీ పాలనా పాపాలు శాపాలుగా మారాయి**

**జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు**


**విశాఖపట్నం, అక్టోబర్ 7 (నినాదం):** గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఏపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే



లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

## పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

మొదటి పేజీ తరువాయి...



ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

నినాదం
ప్రజాస్వామ్య ఆయుధం



BRANCH SHIFTING

మా విలువైన ఖాతాదారుల కోసం, మా SHAPUR NAGAR బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 07.01.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:

Muthoot Finance Ltd
Ground Floor, Plot.No:5, Survey No:269, LB Nagar Colony, Near Ranga Bhuganga Theater, Shapur Nagar, Ida, Jeedimetla, Medchal–Malkajgiri District, Telangana State, Pin - 500055.
Phone No - 9188902263, 08138911496.
Email id : mgsha599@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి"

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


# మంచినీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్7 (నినాదం) :** ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా దేవరకొండ డివిజన్, డిండి మండలం, కందుకూరు వాగులో మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బతినగా నీటి సరఫరా నిలిచిపోయిన గ్రామాలకు ప్రత్యామ్నాయ పద్ధతిలో ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె కందుకూరు వాగులో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ స్లాబ్ ను పరిశీలించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు.చందంపేట, డిండి మండలాలలోని 92 గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నదని , అందువల్ల చందంపేట, డిండి మండలాలలోని గ్రామాలకు తాగు నీటి సరఫరా నిలిచిపోయిందని, నీటి ప్రవాహం తగ్గిన వెంటనే పైపు లైన్లను పునరుద్ధరిస్తామని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. వాగులో వరద నీరు తగ్గిన వెంటనే పైప్ లైన్లను పునరుద్ధరించాలని, అప్పటివరకు ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా తాగు నీటి ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని దేవరకొండ ఆర్డీఓ ను ఆదేశించారు. పైప్ లైన్ల మరమ్మత్తు, పునరుద్ధరణ నకు తీసుకునే సమయం, పై నుండి నీటి ప్రవాహం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ డిండి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం దక్షత సర్టిఫికేషన్ కు సంబంధించి ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు, సీజనల్ వ్యాధులు, ఓపి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, సిబ్బందిని కేటాయించాలని డాక్టర్ హరిక్రిష్ణ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న ముళ్లపొదలు, చెట్లను తొలగించాలని ఎంపీడీవో ను,తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేషెంట్లతో మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఐటీఐని సందర్శించి భవన నిర్మాణం, ఫ్లోరింగ్ పరిశీలించారు. లీకేజీలు కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు నారాయణ, మహమ్మద్ అక్తర్, నగేష్ ఉన్నారు.

# వైభవంగా బ్రహ్మాండ నాయకుని రథోత్సవం



**బ్రహ్మరథం పట్టిన భక్తజనం**

**వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్**

**వేములవాడ, అక్టోబర్ 07(నినాదం) :** శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతియేటా స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని రథం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ముందు నుండి ప్రధాన పుర వీధుల గుండా కొనసాగిన రథోత్సవం కార్యక్రమంలో భక్తజనులు పాల్గొని బ్రహ్మరథం పట్టారు. స్వామి వారి రథోత్సవ వేడుకలను కనులారా చూసేందుకు తరలి వచ్చిన భక్తజనంతో వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని విప్ వేడుకొన్నారు.

# ఆదర్శ విలువలను బోధించిన రుషి వాల్మీకి మహర్షి

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం):** ధర్మం, సత్యం, ఆదర్శ విలువలను బోధించిన రుషి వాల్మీకి మహర్షి అని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం రోజు సంస్కృత, సాహిత్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, సంస్కృత, సాహిత్యం ఆదికవిగా పిలువబడే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు కార్యాలయంలో నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు. రామాయణ మహాకావ్యం రచించి ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చూపించిన గొప్ప మహనీయులని అన్నారు. ప్రతి ఒక్కరికి వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్, ఖాదర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ రెడ్డి, ఎస్ఈ రాజ్ కుమార్, పలు విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మహిళా

# బ్లూ కోర్టు సేవలు ప్రారంభం

**నారి శక్తి సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్..**



**జమ్మికుంట, అక్టోబర్7 (నినాదం) :** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు మహిళా బ్లూ కోర్టు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లోని మహిళలు ఎక్కువగా 100 కు ఫోన్ చేసి వారి సమస్యలను చెప్పుకోవడం జరుగుతుందని వారి సమస్యలను వారి ఉన్నచోటికి వెళ్లి నేరుగా పరిష్కరించేందుకై జిల్లా సీపీ ఆదేశాల మేరకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో నారీశక్తిలో భాగంగా మహిళా బ్లూ కోర్టు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఏజెన్సీలో జడ్పీటీసీ ఎంపీపీ ఎంపీటీసీ స్థానాలను షెడ్యూల్ తెగలకే కేటాయించాలి

**ఆదివాసి ఐక్య కార్య చరణ కమిటీ డిమాండ్**



**గుండాల అక్టోబర్ 7 (నినాదం) :** గుండాల మండల పరిధి యాపలగడ్డ గ్రామం పగిడిద్దరాజు గద్దెల దగ్గర ఆదివాసి సంఘాల సమావేశం ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూణెం రమణబాబు అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి కొడెం వెంకటేశ్వర్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అలాంటి తరుణంలో ఏజెన్సీలో ఇతర కులాలకు రిజర్వేషన్ కల్పించడం అనేది ఏజెన్సీని అణిచివేసే ప్రణాళికలు పన్నుతున్నట్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉంది, ఏజెన్సీలో ఉండాల్సిన రిజర్వేషన్ ఎస్టీ మహిళ, ఎస్టి పురుష, లేదా ఎస్టి జనరల్, ఉండాలి కానీ ఇతర కులాలకు రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు అని అన్నారు, ఏజెన్సీ చట్టాలైన1/59 మరియు 1/70 చట్టాలు పూర్తిగా అనివీర్యం అవుతున్నాయి అని ఆదివాసి సంఘాలు దశాబ్దాలుగా పోరాటం చేస్తుంటే పాలకులు పట్టించుకునే పాపాన పోలేదు, అది సరిపోదు అన్నట్లుగా ఇతర కులాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం ఆదివాసీలకు తీరని అన్యాయం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది, ఏజెన్సీ మండలాలలో జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ పదవులు ఆదివాసులకే తప్ప ఏ ఇతర కులాలకు కేటాయించిన కాంగ్రెస్ పతనం ఏజెన్సీలో కాయం గుండాల మండల కేంద్రంలో ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో గుండాల మండలం జడ్పిటిసి అభ్యర్థులుగా వాగబోయిన చంద్రయ్య దొర,కొడెం వెంకటేశ్వర్లు లను నియమించడం జరిగింది , ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీను, తుడుం దెబ్బ జిల్లా నాయకులు ఊకె రామకృష్ణ, ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పెండకట్ల మహేందర్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, పెండకట్ల నాగరాజు, సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి కల్తీ లక్ష్మణ్, పూనెం వసంత్, సుదర్శన్,గోగ్గేల సుధాకర్, తెల్లం కిరణ్,శివాజీ,లిపిన్,పూనెం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల నోటికాడి బుక్క లాక్కుంటున్నారెందుకు

**జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్**



**వేములవాడ, అక్టోబర్ 07 (నినాదం) :** ప్రభుత్వం జీవో 9 ద్వార ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేస్తే, జీవో 9 ద్వార ఎన్నికలు జరపడం చట్ట విరుద్ధమని, బీసీల నోటికాడి బుక్కను ఎత్తగొట్టడానికి కోర్టులను ఆశ్రయించడం ఎంతవరకు సమంజసమని కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రశ్నించారు. మంగళవారం బిసి బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బీసీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్ళు గడుస్తున్నప్పటికి బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు సక్రమంగా అందక పోవడంతో పాటుగా, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఉపాధి, ఉద్యోగ పరంగా సమ న్యాయం జరగడంలేదని అన్నారు. 50 శాతం రిజర్వేషన్లు దాటద్దని 2011లో సుప్రీం కోర్టు సీలింగ్ విదించిందని చెబుతున్న బీసీ వ్యతిరేకులు, 50 శాతం మించవద్దని సీలింగ్ ఉండగా, 9 శాతం లేని అగ్రవర్ణ పేదలకు కేవలం 10 రోజుల్లోనే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తే బీసీలు ఎవరూ అడ్డు పడలేదని, 56.33 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే అడ్డుకుంటున్నారేందుకని ప్రశ్నించారు. బీసీ జనాభా దామాషా ప్రకారంగా బీసీలకు కల్పిస్తున్న 42 శాతం రిజర్వేషన్లు సమంజసమని, అక్టోబర్ 8 న హైకోర్టులో జరుగనున్న విచారణ బీసీలకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అఖిలపక్షంతో ప్రభుత్వం పకడ్బందీగా ముందుకెళ్ళి రిజర్వేషన్లు సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సాధికారిత సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా బీసీ నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, సిహెచ్,రామస్వామి గౌడ్, మల్లారం దేవయ్య, కుంభం రవీందర్, ఎట్టెం సాయికృష్ణ, మారం రాములు, పి.శ్రీనివాస్, గోలు పర్శరాములు, ఎద్దండి రమేష్, కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

---

**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUSHAI GUDA**
**O.S.No. 674 of 2025**

Between:-
Chalamasetty Rajesh babu & others ...Plaintiffs

AND

1.The Thahsildar / MRO Keesar Mandal, Medchal malkajgiri District.
2. All concerned ..Defendants

TO
WHOM so ever it May concern,

The Plaintiffs herein are filed the above suit, (The Suit for declaration to declare the legal heirs) the said is Suit posted on 22-10-2025, for appearance in the said Court at 10-30 A.M. In default the matter will be taken up heard and decided exparte in your absence. This Notice is issued as per the direction of the Hon'ble court.

**SUIT SCHEDULE PROPERTY**

All that part and parcel of plot No. 83, situated in survey No's 184/part, 185/part, 186/part and196/part of keesar-Daira village, Medchal-taluk, Medchal-malkajgiri District previously R.R. Dist,Keesar gram panchayath, admeasuring 300 sq. yards or equlevanat to 250.8 sq. Mtrs As bounded by; North:Road, South: Plot No.80, East :Plots No.82,West::Plot No. 84

**"BY ORDER OF THE COURT"**

SD/-
**V.SARALA REDDY**
ADVOCATE.
L.B. NAGAR, R.R. DIST.
Ph. No. 9391525254

---

**IN THE COURT OF THE HON'BLE DISTRICT SESSIONS JUDGE: RANGAREDDY DIST: AT. L. B. NAGAR.**
**O.S.NO: 397 OF 2025**

Between:
**Smt. Anasuya** and Others ......... **Plaintiffs**

**And**

The Tahsildhar, Balapur Mandal, and another ........ **Defendants**

To
**ALL CONCERNED (TO WHOM SO EVER IT MAY CONCERN)**

Please take notice that the above Plaintiffs, Smt. Anasuya and **Others filed O.S.No: 397 of 2025 on the file of the Principal District Sessions Judge at: LB NAGAR**, seeking to declare them as legal heirs being the wife, sons & daughters of deceased Late Karvan Yadi Reddy, who is the Husband and father of the Plaintiffs and who expired on 28.06.2023 intestate, leaving House property no:6-42/4, admeasuring 741 Sq.Yds, consisting of two floors,in Survey no.171, situated at Badangpet Village and Municipality, Balapur Mandal, Rangareddy Dist. The Hon'ble Court was pleased to order notice to All Concerned in the suit and posted the matter to 31-10-2025.

Therefore, it is hereby informed the general public that,if anyone being interested or claims in respect of estate of deceased Late Karvan Yadi Reddy, may appear before the Hon'ble **Principal District Sessions Judge at: LB NAGAR,** on 31-10-2025at 10.30 a.m, failing Which, the matter will be decided in your absence.

**SCHEDULE OF PROPERTY**

All that the House Bearing no: 6-42/4, (PTIN 1177019023),plotno.13 in survey no.171 admeasuring 741Sq.Yds. Consisting of ground and two floors, Situated at Karvan Ganda Reddy Nagar, Badangpet Village& Minicipality, Balapur Mandal, Rangareddy Dist, is bounded by:NORTH:PlotNo.12,SOUTH:Plot no.14, EAST:Owner'sLand,WEST: 66' wide Road.

**(By order of the Court)**
M/s. A. BALAKISHAN RAO
M. SUNITHA, Advocates
H.No.3-4-485/1, Flat no.B,
1ST FLOOR, Barkatpura,
Hyderabad-27.
CELL:- 9440603468

---

**INCRED FINANCIAL SERVICES LIMITED** — InCred finance

ప్రాంతీయ కార్యాలయ చిరునామా: ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, ఇం.నెం. **6-3-1107 & 1108, 4వ అంతస్తు,** BRR కాంప్లెక్స్, HSBC బిల్డింగ్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్- **500082.** అధీకృత అధికారి -గణపురం నాగరాజు, సంప్రదించు వివరాలు: **9618030085 & 9866010586,** ఇమెయిల్: ganapuram.nagaraju@incred.com.

**అనుబంధం-4ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన :** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, **2002** క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, **2002లోని రూల్ 8(6)తో** చదవబడు నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారిచే భౌతికముగా స్వాధీనం చేసుకొనబడిన సదరు స్థిరాస్తి **రుణగ్రహీతలైన రాజారామ్ రేడియేటర్స్, అనుమాస శ్రీవల్లి & సుధీర్ అనుమాస** వారి నుండి **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు బకాయి ఉన్న మొత్తం రుణ ఖాతా నెం. LNHYD31523-246346258** కు సంబంధించి **రుణబకాయి మొత్తం రూ. 31,80,247.82 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఎనభై వేల రెండు వందల నలభై ఏడు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే)** సదరు మొత్తాన్ని **రాబట్టుకొనుటకు** క్రింద తెలిపిన ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **"ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "అది అలానే" "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన" తేది: **29.10.2025**న బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. **రిజర్వు ధర రూ.34,24,362.45 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు నలభై ఐదు మాత్రమే), బయానా రూ.3,42,436.24 (రూపాయలు మూడు లక్షల నలభై రెండు వేల నాలుగు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే) తేది: 28.10.2025న సా॥6.00 గం॥ల** వరకు ది **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి ద్వారా ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు ఆస్తి కొనుగోలు కొరకు సీలు వేసిన వేలం వినతితో పాటు అందుకోవలెను. **ఆస్తిని తేది : 22.10.2025 నుండి 28.10.2025 వరకు తనిఖీ చేసుకోవచ్చును. వేలం తేదీ మరియు సమయం 29.10.2025న మ॥3.00 గం॥ల నుండి సా॥6.00 గం॥ల వరకు.** సదరు వేలమును **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,** ఇం.నెం.6-3-1107 & 1108, 4వ అంతస్తు, బిఆర్ఆర్ కాంప్లెక్స్, హెచ్ఎస్‌బిసి బిల్డింగ్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 వద్ద నిర్వహించబడును.

**తనఖా ఆస్తి వివరణ :** తెలంగాణ రాష్ట్రం **501301,** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, చీర్యాల్ గ్రామం మరియు గ్రామ పంచాయతిలో గల సర్వే నెం.లు **180, 184, 185** మరియు **186**లో భాగంగా ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లో **900** చ.అ.ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియాతో**133** చ.గ.లు లేదా **111.18** చ.మీ.ల విస్తీర్ణం ఇం.నెం.**4-115/8-10** తో ప్లాట్ నెం.**43** భాగం (తూర్పు భాగం)పై నివాసిత ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.**42,** పడమర: ప్లాట్ నెం.**43** భాగం, దక్షిణం: **25'** వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. **34** భాగం.

అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ : అనగా **https://www.incred.com/Auction_Notices.html.** లో ఏర్పాటు చేసిన లింక్‌కు రెఫర్ చేయడమైనది.

ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి
తేది : 08.10.2025

సం/- అధీకృత అధికారి
ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున

---

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** — MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనాకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E), తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (m) లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశములలో బ్రాంచ్‌లు కలిగి ఉండి మరియు నమోదిత కార్యాలయము IV/470ఎ (పాతది) w/638ఎ (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిసూర్, కేరళ-680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేయుచున్నారు. దిగువ తెలిపిన టేబుల్‌లోని కాలమ్ నెం. 2 లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ అట్టి నోటీసులు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. వారి కొరకు మరియు అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచారం కొరకు ఈ బహిరంగ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెం./బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ | ఎన్‌పి తేది | నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | అకియుల లావణ్య, అకియుల శ్రీనివాస్, /MHL01110033531/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-503307, నిజామాబాద్ జిల్లా, భీంగల్ వద్ద 73.97 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 5-110 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 4-8 అడుగుల సొంత కలయిక మార్గం, పడమర: బనారపు బావన్న ఇల్లు, దక్షిణం: 12 అడుగుల రోడ్డు, ఉత్తరం: మీసాల అశోక్ ఇల్లు. | 12-09-2025 | 15-09-2025 & రూ. 428585/- |
| 2 | సంగు శ్రీను, సంగు లక్ష్మి, నారల లింగం /NHL01090012234/ కరీంనగర్ | తెలంగాణ-505527, కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మం॥, కొత్తపల్లి గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 150.00 చ॥గ॥లు, 243.60 చ॥అ॥ల బిల్డ్ రూఫ్ ప్లింత్ ఏరియా గల గ్రామ పంచాయతీ కేటాయించిన ఇంటి నెం. 3-40/లో ఖాళీ స్థలంతో పాటు ఆర్‌సిసి రూఫ్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు మరియు సంగు వెంకన్న ఇల్లు, పడమర: బండ అంజయ్య ఖాళీ భూమి, దక్షిణం: 10 అడుగుల దారి, ఉత్తరం: సంగు లచ్చయ్య ఇల్లు. | 12-09-2025 | 15-09-2025 & రూ. 494934/- |
| 3 | పొర్ల మానస, కోన నరేందర్, /MHL01090024072/ కరీంనగర్ | పి.ఓ. కోడూర్‌పక్క జిల్లా, పిన్: 505402, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, బీరప్ప దేవాలయం దగ్గర, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మం॥, కోడూరుపాక గ్రా7॥, ప్లాట్ నెం. 298, 398 రాజన్న సిరిసిల్ల, బోయినిపల్లి మం॥, ఆర్ & ఆర్ కాలనీ, జిపి కోడూరుపాక, కోడూరుపాక రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 316 లో 242 చ॥గ॥లు లేదా 202.34 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 298లో 407.25 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల టిన్ షీట్ ఇంటి నెం. 3-98 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్లాట్ నెం. 35, పడమర: రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం. 297. | 14-09-2025 | 16-09-2025 & రూ. 517681/- |
| 4 | బద్దెనపల్లి శిరీష, పసగ శేఖర్, /MHL01090016793/ కరీంనగర్ | పిఓ. బోనాల, పిన్: 505301, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మం॥, 130 పెద్దబోనాల గ్రా॥, మున్సిపల్ కౌన్సిల్ సిరిసిల్ల పరిధిలో మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్ మరియు మం॥, పెద్దబోనాల లొకాలిటీ వద్ద 188.88 చ॥గ॥లు లేదా 157.92 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఖాళీ స్థలం మున్సిపల్ డోర్ నెం. 1-30 తో కూడిన ఆర్‌సిసి & బిల్డ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18' వెడల్పు రోడ్డు, పడమర: ఖాళీ స్థలంలోని ఐదు ఇల్లులు, దక్షిణం: పంగ పోచయ్య ఇల్లు, ఉత్తరం: కాలపురం మల్లవ్వ ఇల్లు. | 14-09-2025 | 16-09-2025 & రూ. 710196/- |
| 5 | నారల రేణుక, నారల లింగం, లెంకల సంపత్ /MHL01090015904/ కరీంనగర్ | పి.ఓ. నారాయణ్‌పూర్, పిన్: 505481, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, సిద్దిపేటజిల్లా, కొహెడ మం॥, నారాయణపూర్, 472 విజయ నగర్ కాలనీ, హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధి మరియు సిద్దిపేట జిల్లా, కొహెడ మం॥, నారాయణపూర్ గ్రా॥, విజయనగర్ కాలనీ లొకాలిటీ వద్ద 353.61 చ॥గ॥ల విస్తీర్ణములోని ఎసిసి రూఫ్ టిన్ షెడ్ ఇంటి నెం. 4-72 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నారల మల్లయ్య ఇల్లు, పడమర: నారల మల్లేశం ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, ఉత్తరం: ముతనగారి మల్లా రెడ్డి భూమి. | 14-09-2025 | 16-09-2025 & రూ. 714691/- |
| 6 | మల్యాల రేణుక, మల్యాల అంజనేయులు, /MLAP0109036181/ కరీంనగర్ | తెలంగాణ-505403, రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తిమం॥, బండపల్లి గ్రా॥ వద్ద 162 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 4-97 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బింగి మురళి మరియు బింగి ఆనందం యొక్క ఖాళీ స్థలంలో ఉన్న ఇల్లు, పడమర: లేన్, దక్షిణం: లక్ష్మినరసింహా స్వామి దేవాలయం, ఉత్తరం: లేన్. | 14-09-2025 | 16-09-2025 & రూ. 513224/- |
| 7 | జోగిల్లి దుర్గవ్వ, జోగిల్లి శంకర్ బాబు, ఎనగంధుల సతీష్ /NHL01090001976/ కరీంనగర్ | తెలంగాణ-505404, రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మం॥, తుర్కపల్లి గ్రా॥ వద్ద మొత్తం ప్లాట్ ఏరియా 181.00 చ॥గ॥, ప్లింత్ ఏరియా 544.00 చ॥గ॥లు గల గృహము ఇంటి నెం. 1-23 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జోగిల్లి రాజ నర్సయ్య ఖాళీ స్థలంలోని ఇల్లు, పడమర: కుంట విశ్వనాథం ఖాళీ స్థలంలోని ఇల్లు, దక్షిణం: జి.పి. సి.సి. రోడ్డు, ఉత్తరం: బావికాడి బానయ్య ఖాళీ స్థలంలోని ఇల్లు. | 14-09-2025 | 16-09-2025 & రూ. 1388085/- |
| 8 | మెరుగు వెంకటేష్, మెరుగు పార్వతి, మెరుగు రాజశేఖర్, జక్కుల ఐలయ్య /NLAP0111018134/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పిన్: 505209, తెలంగాణ, కరీంనగర్, పి.ఓ. గోదావరిఖని, కరీంనగర్, చౌరస్తా దగ్గర, గోదావరిఖని, రామగుండం మున్సిపాలిటీ పరిధి, జంగం గ్రా॥ వద్ద సర్వే నెం. 662లో 176 చ॥గ॥ల విస్తీర్ణములోని ఎసిసి రూఫ్ గృహము ఇంటి నెం. 18-6-205/2/బి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మెరుగు మల్లేష్ ఖాళీ స్థలం, పడమర: గాడె మల్లయ్య & కె. రాయమల్లు ఖాళీ స్థలం, దక్షిణం: 24 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కె. మురళీధర్ రావ్ & ఇతరుల ఖాళీ స్థలం. | 15-09-2025 | 18-09-2025 & రూ. 438379/- |
| 9 | అంబాల మమత, అంబాల శ్రీనివాస్/ MHL01090037937/ కరీంనగర్ | పిన్: 505153, తెలంగాణ, జిపి మల్లియాల పరిధి, పెద్దపల్లి జిల్లా, శ్రీరాంపూర్ మం॥, మల్లియాల గ్రా॥, జగ్గయ్యపల్లి హెచ్/ఓ. వద్ద 183.22 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 6-28 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎ. సామయ్య ఇల్లు, పడమర: ఎ. పోచయ్య ఇల్లు, దక్షిణం: ఎస్ మణి ఖాళీ భూమి, ఉత్తరం: ఎస్. మని ఇల్లు మరియు దారి. | 15-09-2025 | 18-09-2025 & రూ. 534864/- |
| 10 | బరిగెల సతీష్, బరిగెల స్వప్న, బరిగెల దయాకర్/ NHL00720026019/ వరంగల్ | పిన్: 506310, తెలంగాణ, వరంగల్, పి.ఓ. ఆనోల్, హన్మకొండ, ఎస్.సి. ఫంక్షన్ హాల్ దగ్గర, హనుమకొండ జిల్లా, ఇనవోలు మం॥, ఇనవోలు గ్రామ పంచాయతీ & గ్రా॥ వద్ద 212.38 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 2/133 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొమురయ్య ఇల్లు, పడమర: 15'-00" అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: బి. అనిల్ ఇల్లు, ఉత్తరం: కె. యాదగిరి ఇల్లు. | 15-09-2025 | 18-09-2025 & రూ. 671731/- |
| 11 | మంద తులసి, మంద అశోక్ కుమార్, మంద స్వాతి/ NHL01110003836/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పిన్: 502110, తెలంగాణ, మెదక్, బ్లాక్ నెం. 11 మరియు వార్డు నెం. 2, మెదక్ జిల్లా, టౌన్, మున్సిపాలిటీ మరియు మం॥లోని దయాకర్ లొకాలిటీ వద్ద 700.00 చ॥అ॥లు లేదా 77.78 చ॥గ॥లు దానికి సమానమైన 65.00 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ నెం. 2-11-2/1 కలిగిన కూల్చివేసిన గుడిసె యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎ. శ్యామ్ ఖాళీ స్థలం, పడమర: 20-0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: రాబిన్ సిన్ ఖాళీ స్థలం. | 16-09-2025 | 18-09-2025 & రూ. 186775/- |
| 12 | కొండ చిలారి, కొండ లావణ్య, వల్లపు కృష్ణ/ NHL01110008434/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పిన్: 500078, తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ముడు చింతలపల్లి మం॥ కొత్తది, శామీర్‌పేట్ మం॥ పాతది & కొల్తూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 600/ఏ, 600/బి, 172.0 చ॥గ॥ల విస్తీర్ణములోని 420.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా పాతది ఇంటి నెం. 3-13, ఇంటి నెం. 3-68/1, అసెస్‌మెంట్ నెం. 472 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొండ భిక్షపతి ఖాళీ స్థలం, పడమర: బండి అంజనేయులు ఇల్లు, దక్షిణం: కొండ నర్సింగ్ రావ్ ఖాళీ స్థలం, ఉత్తరం: కొండ నర్సింగ్ రావ్ ఖాళీ స్థలం. | 16-09-2025 | 18-09-2025 & రూ. 417912/- |
| 13 | గుట్టు లక్ష్మి, గట్టు రామకృష్ణ/ MHL01090018842/ కరీంనగర్ | పిన్: 505502, తెలంగాణ, కరీంనగర్ జిల్లా, వీణవంక మం॥, రెడ్డిపల్లి గ్రా॥ వద్ద 363 చ॥గ॥లు లేదా 303.46 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 2-62 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తోట ప్రభాకర్ ప్లాటు, పడమర: తోట వెంకటయ్య ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ రోడ్డు, ఉత్తరం: కురిమిండ్ల సాదయ్య ఇల్లు. | 16-09-2025 | 18-09-2025 & రూ. 700272/- |
| 14 | పసిలేటి రామకృష్ణ, పసుపులేటి సమ్మక్క, మందన్ శ్రీను/ NHL01110008456/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పిన్: 508248, తెలంగాణ, నల్గొండ, పి.ఓ. పెద్దమునిగల్ బిక, నల్గొండ, వాటర్ ట్యాంకు దగ్గర, నేరేడుగొమ్ము మం॥, పెద్దమునిగల్ గ్రా॥, బ్లాక్ నెం. 01, 219 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-196 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇంటర్నల్ రోడ్డు, పడమర: అడెపు అంజయ్య ఇల్లు, దక్షిణం: ఇంటర్నల్ రోడ్డు, ఉత్తరం: గంగుల రామకృష్ణ ఇల్లు. | 17-09-2025 | 18-09-2025 & రూ. 303965/- |

కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధింత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏ సమయములోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనవచ్చునని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 08.10.2025,
ప్రదేశం: తెలంగాణ,

సం/- అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** — IKF Home Finance

ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్, నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500 081.

**స్వాధీనతా ప్రకటన** స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా పేరు | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | **Lan :- LNMRG05322-230005745** 1)శ్రీ ప్రవీణ్ సింగలంబట్ల, తండ్రి. శ్రీ సత్యనారాయణ ఎస్, 2) శ్రీ ప్రవీణ్ సింగలంబట్ల, O/O M/S Ss ఇంజనీరింగ్ వర్క్స్ 3)శ్రీమతి నాగమణి సింగలంబట్ల, భర్త. శ్రీ. సత్యనారాయణ ఎస్ | తెలంగాణ రాష్ట్రం-508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం, మిర్యాలగూడ టౌన్, అహ్మద్‌పుర, నెహ్రూనగర్, 360 చ.అ.ల ఎసిసి విస్తీర్ణం, 58 చ.గ.ల విస్తీర్ణం యొక్క సైట్‌లో నిర్మించిన బ్లాక్ నెం.24, సర్వే నెం.994, నెం.24-55 గల నివాసిత ఇంటి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 7' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** సిగిలంబట్ల జానకమ్మ ఇల్లు, డోర్ నెం.24-57, **తూర్పు:** సిగిలంబట్ల సత్యనారాయణ ఇల్లు, డోర్ నెం.24-56, **పడమర:** సిగిలంబట్ల వెంకటేశ్వర్లు ఇల్లు, డోర్ నెం.24-54. | **14.07.2025 రూ. 13,63,223.92** (రూపాయలు పదమూడు లక్షల అరవై మూడు వేల రెండు వందల ఇరవై మూడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | **06.10.2025** |

ప్రదేశం: నల్గొండ, తెలంగాణ
తేది: 06.10.2025

సం/- అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

---

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** — HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, **2002** (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్) దాని కార్పోరేట్ ఆఫీస్ **167-169,** 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై**-600015** మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- అశోక భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. **101,** మున్సిపల్ నెం. **1-8-271** నుండి **273 & 1-8-301** నుండి **302,** 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్**-500003** వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తం తేది: **07.10.2025** నాటికి రూ. **52,23,963/-** కి సంబంధించి రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ గోవుల రవికుమార్, 2. శ్రీమతి వడ్డే మాధవి, ఇరువురి నివాసం: ఇంటి నెం. 17-1-383/బిపి/187, ఇంద్రప్రస్త కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500059. రుణ ఖాతా నెం. **AP-KPL-KMPL-A000000037.** | **21/12/2024 & రూ. 45,95,781/-** బిడ్డు పెంపుదల మొత్తం: రూ. **10000/-** | **19/04/2025** / **07/10/2025** తేది నాటికి మొత్తం బకాయిలు రూ. **52,23,963/-** | రూ. **47,68,000/-** / బయానా (ఇఎండి) రూ. **4,76,800/-** | 25-అక్టోబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 25-అక్టోబర్-2025న మ. 03.00 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 27-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |

**స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, షాద్‌నగర్ మున్సిపాలిటీ వద్ద ఫరూఖ్‌నగర్-షాద్‌నగర్ వద్ద సర్వే నెం. 290 లో 150.33 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 125.69 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్‌లోని ఆర్‌సిసి స్లాబ్‌తో నిర్మించబడిన 1356.25 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ప్లాట్ నెంలు. (కూల్చివేసిన ఇంటి నెం. 18-398/2/బి11/ఏ/1), పిటిఐఎన్ నెం. 1187015555 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 33'-0' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాటు, తూర్పు: ఎండి అస్లాము అహ్మెద్ ప్లాటు, పడమర: ఇతరుల ప్లాటు.

**చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా **RTGS/NEFT** ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. **HHFLTDAPKPLKMPLA37,** డి) **IFSC Code: HDFC0004989**

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: 1.** ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ **Support@bankeauctions.com,** కుమారి ధరణి, మొబైల్: **9948182222.** ఇమెయిల్: **andhra@c1india.com, 7.** ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు **https://www.bankeauctions.com**లో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో **25-అక్టోబర్-2025** లేదా అంతకు ముందు చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, **అధీకృత అధికారి,** హెచ్‌హెచ్ఎఫ్ఎల్ బ్రాంచ్ ఆఫీస్: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ **లిమిటెడ్, అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500003** అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో **25-అక్టోబర్-2025**న మ. **03.00** గం॥లోగా సమర్పించాలి. సీల్డ్ కవర్ పై గోవుల రవి కుమార్ ఆస్తి కొరకు "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్-లోన్ ఖాతా నెం. AP/KPL/KMPL/A000000037 (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. **10.** బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. **11.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, శ్రీ రాఘవ రెడ్డి (ఆర్ఎల్ఎం), బ్రాంచ్ ఆఫీస్, **హిందూజ హౌసింగ్ లిమిటెడ్, అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500003** మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **24.** మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని **అధీకృత అధికారి** రాఘవ రెడ్డి (ఆర్ఎల్ఎం), మొబైల్ నెం. **9701926791** & భాస్కర్ సిఎల్ఎం, సెల్ నెం. **8247673058** లను సంప్రదించవలెను. **25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 15 (పదిహేను) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: **08.10.2025**

సం/- అధీకృత అధికారి -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

## మందుల తయారీకి మానవ శరీరమే మూలం

**నేత్ర అవయవ, శరీర దాన ప్రోత్సాహకులు సంఘం అధ్యక్షులు ఈశ్వర్ లింగ**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం) :** డెడ్ బాడీ లేనిదే మందులు తయారు చేయడం సాధ్యం కాదని, మంణానంతరం మృతదేహాన్ని కాల్చడం, పాతి పెట్టడం కంటే మెడికల్ కాలేజ్‌లకు దానం చేస్తే విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపయోగం ఉంటుందని, దీని మూలంగా నైపుణ్యం గల వైద్యులను భావితరాలకు అందించగలుగుతామని నేత్ర అవయవ, శరీర దాన ప్రోత్సాహకులు సంఘం అధ్యక్షులు ఈశ్వర్ లింగ అన్నారు. మంగళవారం పెన్షనర్స్ భవన్ లో జరిగిన బాడీ అవయవ దాన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో 10 లక్షల 50 వేల మంది అంధులు ఉన్నారని ,ప్రతి సంవత్సరం మన దేశంలో కోటి మంది మరణిస్తే కేవలం 27 వేల మంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారని , ఒకవేళ నేత్రదానం చేసిన కోట్లాదిమందికి చూపు తెప్పించే అవకాశం ఉందని, ఆయన అన్నారు, ఇంకా వారు మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధులు ఉండి 100 సంవత్సరాల వయస్సు వారు కూడా నేత్రదానం చేయచ్చని ఆయన అన్నారు. చనిపోయిన వారి పైనే వైద్య విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నారని ఒక్కొక్క డెడ్ బాడీ ఒక ప్రొఫెసర్ తో సమానమని ఆయన అన్నారు. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కే రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు మాట్లాడుతూ మత విశ్వాసాలు కులాచారాలు వీటన్నిటిని పక్కకు పెట్టి మానవులకు ఉపయోగపడే పునర్జన్మ నిచ్చే డెడ్ బాడీ అవయవ దానం ఇలాంటి కార్యక్రమాలకు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంకా మల్లారెడ్డి, శిరప హనుమన్లు, నర్సింలు, బాడీ డొనేషన్ ఇచ్చిన పెద్ది వెంకట్ రాములు , సంధ్య, అవయవ దానం చేసిన అంది సాయిలు, అనురాధ, సుధాకర్, నాగేశ్వరరావు, పురుషోత్తం, తదితరులు మాట్లాడారు. సిర్ప లింగయ్య పాడిన పాటలు అందరినీ అలరించాయి.పలువురు వక్తలు మాట్లాడుతూ నేత్ర దానానికి కుటుంబ సంప్రదాయంగా మార్చాలని బ్రెయిన్ డెడ్ కేసుల్లో అవయవ దానానికి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలని దేహదానంతో భావి వైద్యుల విద్యా పరిశోధనలకు సహకరించాలని దీనికోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది.

### మహనీయుల జీవితాలను

## ఆదర్శంగా తీసుకోవాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 7(నినాదం):** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికిపూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకిఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయం తిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షివాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ పరీక్షలపై కఠిన చర్యలు

**పిసిపిఎన్‌డిటి. యాక్ట్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):** గర్భధారణకు ముందుగర్భధారణ సమయంలో రోగనిర్ధారణపద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగనిర్ధారణ చట్టం 1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖరరావు, ఖమ్మం సీపీ సునీల్ దత్‌తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ అనుదీప్‌మాట్లాడుతూ ఫర్టిలిటీ సెంటర్‌లలో చికిత్సకు అయ్యేఖర్చు నియంత్రణ, రేట్ కార్డు ప్రదర్శన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతిప్రసూతి ఆసుపత్రిలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పిసిపిఎన్‌డిటి. యాక్ట్‌పై బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు.చిన్నపిల్లల దత్తత కోసం సమాజంలో భారీ డిమాండ్ ఉందని,అనవసరంగా పిల్లలను చంపేసం స్థితి పోవాలని,పుట్టిన తర్వాత దత్తత ఇచ్చేందుకు గల అవకాశాల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఖమ్మంజిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి స్కానింగ్‌కు సంబంధించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని స్కానింగ్ కేంద్రాలు ఎక్కడైనా ఉన్నాయో పరిశీలించిచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 946 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ,పురుష లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించు కున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం జైలు, జరిమాన విధించబడుతుందని, కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతినెల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయా లని, జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని తెలిపారు.ఆసుపత్రుల అనుమతి జారీ చేసే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖరరావు మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి. క్రింద నమోదు చేసే కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా అవసరమైనఆధారాలు సేకరించాలని అన్నారు.సీపీ సునీల్ దత్ మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి.చట్టం కట్టుదిట్టంగా అమలు చేసేందుకు పోలీస్ శాఖ తరఫున సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని, ప్రతి కేసునమోదు చేసే సమయంలో వీడియో రికార్డింగ్ సాక్ష్యాలతో పట్టుకోవాలన్నారు.గతంలో తప్పులు జరిగిన ఆసుపత్రులు మరోసారి నడిపించే అవకాశంఉందని,వాటిపైగట్టినిఘా ఏర్పాటు చేయాలన్నారు. సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ పీవోలు డా. చందునాయక్, డా.సి.బిందుశ్రీ, డా.డి.రామారావు, డా. పి.వెంకట రమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.శంకర్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా.ఎస్.రెహానా బేగం, డా. ఎస్. మంగళ, డా. జి. అపర్ణ, జాగృతి ఎన్జీవో ఎం.కుముదిని, డిసిపివో టి. విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిజేఐపై దాడి న్యాయ చరిత్రలో చీకటి రోజు

**ప్రముఖ న్యాయవాది మల్లెల ఉషారాణి**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):** భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పైన నిన్న జరిగిన దాడిని నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, న్యాయవాది మల్లెల ఉషారాణి ఖండించారు. ఆమె మాట్లాడుతూ.. సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన ఈ దాడి భారతన్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు.ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు ఈతరహా ఘటనలు ప్రమాదకరమనీ, ఇటువంటి సంఘటనలు, పునరావృతం, కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ముద్దాయిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కె.మునీలా, రాజేశ్వరి, విజయలక్ష్మి, శిరీష, రేణుక, సుశీల, సంధ్య, రమ్య, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సాయిశ్రీజ




**ఖమ్మంప్రతినిధి,అక్టోబర్7 (నినాదం):** ఇటీవల ప్రకటించిన గ్రూప్-1లో ఫలితాల్లో బీసీ సంక్షేమ అధికారిగా ఎంపికై, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా కేటాయించబడిన సాయిశ్రీజ,శిక్షణలో భాగంగా ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా, మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి వున్నారు.

## కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలి




**పాలేరు అక్టోబర్.7( నినాదం):** తిరుమలాయపాలెం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలి సిపిఎం జెండా ఎగరాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు. తిరుమల పాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో పద్మనాభుల సుధాకర్ రావు అధ్యక్షుడు కొమ్ము శ్రీను మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గ్రామ గ్రామాన ఎర్రజెండాను గెలిపించుకోవడం కోసం కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని, ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీపై ఎర్ర జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని సిపిఎం సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. 4ఏళ్లుగా తిరుమలాయపాలెం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి అనేక విజయాలు సాధించి ప్రజల అండగున్న పార్టీ సిపిఎం అని సిపిఎం పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు, పద్నాలుగుల సుధాకర్ రావు, దొండేటి నిర్మల్ రావు, బింగి రమేష్, కొత్తపల్లి వెంకన్న, ఎస్కె ఫతేహమ్మద్,నిరసన వెంకటేష్, గుండమ్మల, ఉపేందర్, నాగాటి సురేష్ ముత్తయ్య, వేగినాటి వెంకట్రావు, వరుణ్ కొమ్ము నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి



**గుండాల అక్టోబర్ 7 (నినాదం):** గుండాల మండల కేంద్రంలో కొమరంభీం విగ్రహం వద్ద తుడుందెబ్బ మండల అధ్యక్షులు గోవింద్ నరసింహారావు ఆధ్వ ర్యంలో కొమరం భీమ్ 85 వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, తుడుం దెబ్బ ప్రచార కార్యదర్శి పూణెం శ్రీను, రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ప్రజాపంద మాస్ లైన్ గుండాల మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనేం రమణబాబు పాల్గొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ, కొమరం భీమ్ ఆశయాలతో ముందుకు సాగాలని జల్ జంగిల్ జమీన్ కోసం ఏజెన్సీ చట్టాల కోసం కొమరం భీమ్ అనేక పోరాటాలు చేసి ఈరోజు ఆదివాసీ సమాజానికి దేవుడయ్యారని, కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసి ప్రజానీకం ఉద్యమాలు ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో, తుడుం దెబ్బ జిల్లా నాయకులు రామకృష్ణ, ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పెండకట్ల మహేందర్, సంయుక్త కార్యదర్శి కల్తీ లక్ష్మణ్, పూనెం వసంత్, సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి గొగ్గెల సుధాకర్, వేణు, తెల్లం కిరణ్, శివాజీ, లెఫిన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 7(నినాదం):**సిసి కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల పట్ల అన్ని పోలీస్‌స్టేషన్లో ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు పటిష్టచర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు. ముందుగాకొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం టూ టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ సీఐ కరుణాకర్, త్రీ టౌన్ సీఐ శివప్రసాద్, సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని తెలిపారు. భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తిం చాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి, అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### లైసెన్స్ ఆయుధాలు

## అప్పగించాలి

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం):** స్థానిక సంస్థలఎన్నికల సందర్భంగా లైసెన్స్ ఆయుధాలు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామా బాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గల వారు ఆర్మ్స్ లైసెన్స్ పొందిన వారు సెక్షన్ 21 ఆఫ్ ఆర్మ్స్ యాక్టు 1959 ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మ్స్ లైసెన్స్ పొంది ఉన్న వారు వారి లైసెన్స్ ఆయుధాలను సంబంధింత పోలీస్ స్టేషన్లలోఈనెల 9లోపు జమ చేయాలని తెలిపారు.ఎవరయిన లైసెన్స్ ఆయు ధాలు జమ చేయనట్లయితే వారిపై ఆర్మ్స్ యాక్టు ప్రకారంగా చట్టరీత్యా చర్యలు తీసుకుం టామన్నారు. ఎవరైతే అట్టి ఉత్తర్వుల నుండి మినహాయింపు పొందగోరు తారో వారు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలోని సంబంధిత అధికారికి రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన తాహెర్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందడంతో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట గంగారెడ్డి, మునిపల్లి చిన్న సాయరెడ్డి ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం) :** నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసారం అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె.రామచంద్ర రావు ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి ఫోటోకు పుష్పగుచ్చాలు సమర్పించారు. అదనపు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీ మద్రా మాయణ మహాకావ్య సృష్టికర్త మహర్షి వాల్మీకి అని, ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాడిగా అడవిలో పెరిగి, సప్త ఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహానీయుడు అని తెలిపారు. అందరూ ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందని, ఆదర్శవంతమైన జీవితం గడపడంతో పాటు సమాజ శ్రేయస్సుకు అవసరమైన జీవన సూత్రాలను, రామాయణం ద్వారా వాల్మీకి బోధించారని తెలియజేశారు. ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్, బషీర్ అహ్మద్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ లు శ్రీనివాస్, తిరుపతి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్ వీరయ్య, పోలీస్ కార్యాలయం సిబ్బంది,సి.సి.ఆర్.బి, సి.ఎస్.బి, ఐ.టి కోర్ , పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కాంప్లెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

### గవాయ్‌పై దాడి భారత రాజ్యాంగాన్ని

## అవమానించడమే


**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):** భారత న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై న్యాయవాది రాజేశ్ కిషోర్ చెప్పు విసిరి దాడి చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈదాడి దిగ్భ్రాంతికరమని తెలియజేశారు.అతన్ని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. రాజ్యాంగ పరిధిలో రాజ్యాంగానికి అనుగుణంగా న్యాయవ్య వస్థ, న్యాయ మూర్తులు తీర్పులివ్వడం, వ్యాఖ్యానాలు చేసే వైఖరి ఉంటుందని తెలిపారు.కానీ మనువాద,మతోన్మాద, ఆధిపత్య ధోరణులకు, సనాతన ధర్మానికి, లేదా ఇతర మతాలకు అనుకూలమైన రీతిలో తీర్పులుండాలనే రెచ్చగొట్టే వైఖరి సరైంది కాదని పేర్కొన్నారు. కేంద్రంలో అధికా రంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న వైఖరి వల్లేఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇది రాజ్యాం గాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక శక్తులను అవమానించే ఘటన అని తెలిపారు. కుల అసమానతలు, మతోన్మాద రాజకీయాలు, మూఢ విశ్వాసాన్ని పెంచి పోషించే విధంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తన నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలకు భయపడే సమస్య లేదంటూ ప్రధాన న్యాయమూర్తి చెప్పడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. కుల, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులన్నీ, సామాజిక న్యాయం కోరే, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే శక్తులన్నీ ఐక్యంగా నిలబడి పోరాడాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ప్రజలు కూడా స్పందించి ఇలాంటి దాడులను సంఘటితంగా వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### జాతీయ అవార్డు గ్రహీత

## తాళ్లూరి పల్లవికి ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):**జాతీయస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాం అసిస్టెన్స్ విభాగంలో ప్రధాన మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాళ్లూరి పల్లవిని గ్రామవాసులు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఎకో పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ ,ఖమ్మం రూరల్ మాజీ జడ్పిటిసి సభ్యులు పెరుమాళ్ల పల్లి మోహన్ రావు, సంస్థసభ్యులు, ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్ వాలూరుపల్లి లక్ష్మినారాయణ, పాపులర్ చానల్ చైర్మన్ సాదిక్ అలీ, ఆరెంపుల హైస్కూల్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.తాళ్లూరి పల్లవి మరియు ఆమె తండ్రి తాళ్లూరి రవిప్రసాద్‌లను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## అర్ధరాత్రి వేళ సీపీ తనిఖీలు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం) :** నిజామాబాద్ నగరంలో సోమవారం అర్ధరాత్రి వేళ సీపీ సాయి చైతన్య పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా రైల్వే స్టేషన్ , ఆర్టీసీ బస్టాండ్ , గాంధీచౌక్ , నెహ్రూ పార్క్, శివాజీ నగర్ , కంఠేశ్వర్, దేవీ రోడ్డు , ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేసిన పోలీసులకు పలు సూచనలు చేశారు. నగరంలో ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కారణం లేకుండా బయట తిరుగుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి ఈ విధంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఇండియా అనుబంధ సంస్థలతో సిఎస్ఆర్ పై సమీక్ష



**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):** మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 నుండి 1.30 గంటల వరకు బొగ్గుమంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి రూపేందర్ బ్రార్ కోల్ ఇండియా పరిధిలోని అన్నీ బొగ్గుసంస్థల, వాణిజ్య బొగ్గుమైనింగ్ కంపెనీల ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ఆర్ విది విధానాలపై సమీక్షను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు సింగరేణి సంస్థ తరపునసింగరేణి భవన్ నుండి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ హాజరైనారు. కాన్ఫరెన్స్‌లో బొగ్గు రంగంలో సిఎస్ఆర్ దాని పాలసీ ఫ్రేమ్ వర్క్‌పై అన్నీ బొగ్గు సంస్థల ప్రతినిధులతో సమీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి భవన్ నుండి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ , సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డివై.పిఎం బి.గట్టు స్వామి, సీనియర్ పిఓ గౌస్ పాషా, సీనియర్ ఆసిస్టంట్ రవి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయన ధైర్యం త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

**ఎమ్మెల్యే జారె జారె ఆదినారాయణ**

**ఘనంగా విప్లవ వీరుడు కొమరం భీమ్ వర్ధంతి**



**దమ్మపేట, అక్టోబర్ 7(నినాదం):** ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని, ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటికీ తరానికి స్ఫూర్తి అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినం కాకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాల సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

## కంటి వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు



**పాలేరు అక్టోబర్.7( నినాదం):** నేలకొం డపల్లి మండల పరిధిలోని బోదలబండ గ్రామంలో ప్రజలకు మెరుగైన కంటి ఆరోగ్యాన్ని అందించేందుకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్నిభక్తరామ దాసు సర్వీస్ సొసైటీ, లయన్ కంటి వైద్యశాల,వైరా సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ నందు నిర్వహించారు.ఈ శిబిరానికి గ్రామం పరిసర ప్రాంతాల నుండి కంటి సమస్యలతో బాధపడు తున్న 200మందికిపైగా ప్రజలు వచ్చారు. వచ్చి న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాల గురించి సూచనలు అందించారు. ఈ పరీక్షల్లో భాగంగా, 35 మందికి కంటి సమస్య తీవ్రంగా ఉన్నట్టు గుర్తించి, వారికి త్వరలోనే ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సేవా కార్యక్రమం లో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ ఏటుకూరి వెంకట రామారావు, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, ఐ క్యాంపు చైర్మన్ గెల్లా జగన్మోహన్రావు, సొసైటీ మాజీ అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావుతోపాటు పలువురు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు. అలాగే, లయన్ కంటి వైద్యశాల డాక్టర్ రవిచంద్ర, సొసైటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషించారు. ఇటువంటి ఉచిత శిబిరాల ద్వారా పేద ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కంటిచూపుతో బాధప డుతున్న వారికి సకాలంలో చికిత్స అందించడానికి ఈ శిబిరం ఉపయోగపడింది.

## రామావత్ లాల్ సింగ్‌ను సన్మానించిన మారయ్యగౌడ్



**నిజామాబాద్ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం):** నిజామా బాదు నగరంలో పిహెచ్‌డి సాధించిన టీవియూవియూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ లాల్‌సింగ్‌ను ఎస్ఎస్ ఆర్ అధినేత మారయ్యగౌడ్ తన ఛాంబర్‌లో శాలువాతో సత్కరించి అభినందనలుతెలిపారు.భవిష్యత్తు కాలంలో మంచి రాజకీయ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన ప్రశంసించారు. తనను సన్మానించినందుకు లాల్ సింగ్ మారయ్యగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

**ప్రభుత్వ రంగంలో వైద్య విద్యతను అందకుండా చేసే కుట్ర**

**9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తా**

**అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకు రచ్చబండ**

**ప్రతి పంచాయతీ నుంచి**

**500 మందితో సంతకాలు సేకరణ**

**వైసిపి అధినేత, మాజీ సీఎం జగన్ వెల్లడి**



**అమరావతి, అక్టోబర్7(నినాదం):** ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు. 'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్‌ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి. మనం ఉన్నప్పుడే 2023-24లోనే కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. మరో రెండు కాలేజీలు క్లాసులకు అందుబాటులోకి తెచ్చాం. తద్వారా 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పులివెందులోల 50 సీట్లు ఔఓఅ ఇస్తే.. వద్దని చంద్రబాబు లెటర్ రాశాడు. మన హయాంలోనే అవసరమైన నిధులకు ÷నాన్సియల్ టై అప్ చేశాం. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సేకరిస్తున్నాడు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాలకోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.


## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

### డిమాండ్ నోటీసు

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు మరియు నమోదిత కార్యాలయము IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ- 680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట 'MAHOFIN'గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి ఇతర విషయాలతో పాటు నివాస యూనిట్ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ నెం.2లో తెలిపిన విధముగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు సదరు రుణగ్రహీతలకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఏ తేది | నోటీస్ పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | అరికిల్ల పద్మ, అరికిల్ల బాబు/ MA90COLONS000005005486/ విజయవాడ | ఆంధ్రప్రదేశ్-506002, వరంగల్ అర్బన్ జిల్లా, హన్మకొండ, పోచమ్మకుంట వద్ద గల 90.00 చ.గ.లు (లేదా) 75.24 చ.మీ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లాట్‌లో నిర్మించబడి, ఇ.నెం. 5-11-937/బి గల ఆర్‌సిసి నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కరుణ ఇల్లు, పడమర: 15'-00" రోడ్డు, దక్షిణం: శ్రీనివాస్ ఇల్లు, ఉత్తరం: 30'-00" రోడ్డు. | 10-08-2025 | 26-09-2025 & Rs.116075/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 08.10.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశము: వరంగల్ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

### అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ తిరుమల రావ్ కొనథం ....రుణగ్రహీత, 2. శ్రీమతి లిఖిత గోద కొనథం ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 16/230-5-1, ఎస్‌ఆర్‌ఎంటి రోడ్, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. రుణ నెం. AP/VWD/BENZ/A000000560. | 17.09.2024, రూ. 29,43,636/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఆరు వందల ముప్పై ఆరు మాత్రమే) | 24-04-2025 రూ. 32,07,420/- | 01-10-2025 |

**ఆస్తి వివరణ:** కృష్ణ జిల్లా, గుడివాడ మం॥ మరియు సబ్ రిజిస్ట్రీ, బిల్లపాడు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద ఆర్.ఎస్.నెం. 51/1 లో 213 చ॥గ॥లు లేదా 178.08 చ॥మీ॥ల విస్తీర్ణములోని డోర్ నెం. 1/83 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వాసబాల సరస్వతి స్థలం, దక్షిణం: పంట బోదె, పడమర: టి. రంగమ్మ అలియాస్ రంగనాయకమ్మ స్థలం, ఉత్తరం: పంచాయతీ బజార్.

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: విజయవాడ, తేది: 08.10.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

**దాడి చేసిన వ్యక్తిపై చర్యకు వెంకయ్య డిమాండ్**



**నెల్లూరు, అక్టోబర్7(నినాదం):** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు తెలిపారు. రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహారించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులని దూషించడం సరికాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. అలాంటి వారిపై చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలోనే ఉందని గుర్తుచేశారు. మనదేశ కీర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులుపై రెండేళ్లలోపే విచారణ జరగాలని చెప్పారు. ప్రభుత్వాలు కోర్టుల సంఖ్యలు పెంచి, జడ్జిలని నియమించాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.

## జగన్ ర్యాలీకి అనుమతి ఇవ్వలేం: విశాఖ సిపి

**విశాఖపట్నం, అక్టోబర్7(నినాదం):** విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. జగన్ పర్యటన రోజే విశాఖలో మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ ఉంది. మ్యాచ్‌కు జనం భారీగా హాజరయ్యే అవకాశమున్నందున పోలీసు బందోబస్తు అందించాల్సి ఉంది. విశాఖ నుంచి జగన్ రోడ్ మార్గంలో మాకవరపాలెం వెళ్లే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వైకాపా శ్రేణులు ర్యాలీగా వెళ్తే జాతీయ రహదారి బ్లాక్ అవుతుంది. రోడ్ బ్లాక్ అయితే తమిళనాడులో విజయ్ ర్యాలీలో జరిగినట్టు తొక్కిసలాట జరగవచ్చు. ప్రజల భద్రత దృష్ట్యా ఆయన పర్యటనకు అనుమతి ఇవ్వలేము. ఇదే విషయాన్ని నేరుగా వారికి లేఖలో తెలియజేస్తున్నామని సీపీ తెలిపారు.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

**వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు**

**విశాఖపట్నం, అక్టోబర్7(నినాదం):** గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

# 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

**ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్**



**నంద్యాల, అక్టోబర్7(నినాదం):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపి బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరలీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.

# ఊరూరా నారావారి నాటు సారా

**మొలకల చెరువు ఘటనతో అడ్డంగా బుక్**

**కడప ఎంపి అవినాశ్ రెడ్డి విమర్శలు**



**అమరావతి, అక్టోబర్7(నినాదం):** నకిలీ మద్యం వ్యవహారంపై కూటమి సర్కార్‌పై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.. నారావారి సారా ఏ స్థాయిలో అమ్ముతున్నారో ఇట్టే అర్థమయిపోతోందని మండిపడ్డారు. రాయలసీమ, కోస్తా ఆంధ్రాలో నకిలీ మద్యం కంపెనీలను ఏర్పాటు చేసి.. నారావారి ఎన్ బ్రాండ్ తో ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్న ఆయన.. మొలకలచెరువులో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి నకిలీ మద్యం సీజ్ చేశారని.. దీంతో టీడీపీ అడ్డంగాదొరికి పోయిందన్నారు. మొలకలచెరువులో తయారు చేస్తున్న మద్యాన్ని రాయలసీమకు మళ్లిస్తూ కృష్ణా జిల్లాలో తయారు చేస్తున్న నకిలీ మద్యాన్ని కోస్తాంధ్రకు తరలిస్తూ.. కోట్ల దండుకున్నారని.. ఇప్పటి వరకు 5,280 కోట్ల రూపాయల విలువైన అమ్మకాలు జరిగాయని అన్నారు.. ఇక, రాష్ట్రవ్యాప్తంగా 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల కేసులు అమ్ముడయ్యాయి అన్నారు అవినాష్ రెడ్డి.. ఏడాది కాలంలోనే ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేకుండా నకిలీ మద్యం అమ్మకాలు చేస్తున్నారు.. 5280 కోట్ల కుంభకోణానికి తెర లేపి, ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయినా.. ఈ ప్రభుత్వంకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.. ఇలాంటి ప్రభుత్వానికా మనం ఓటు వేశామని ప్రజలు బాధపడుతు, పశ్చాత్తాపపడుతున్నారని తెలిపారు.. నారావారి ఎన్ బ్రాండ్ సారాను అమ్మడం అంటే ప్రజల బలహీనత సొమ్ము చేసుకొని దెబ్బకొట్టారని ఆరోపించారు.. చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ తప్పు కప్పిపుచ్చుకోలేనిదిని, దీనికి భవిష్యత్తులో భారీ మూల్యం చల్లించుకోక తప్పదని జోస్యం చెప్పారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నకిలీ మద్యంతో సంబంధం లేదని తయారీదారుడు విడుదల చేసిన వీడియో చూస్తే ఇంకా అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. నిందితులను తప్పించడానికి అగ్ర నాయకత్వం కృషి చేస్తుందని వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు.

# 9న జగన్ ర్యాలీకి అనుమతి ఇవ్వలేం

**అనకాపల్లి ఎస్పీ**

**తూహిన్ సిన్హా స్పష్టీకరణ**



**అనకాపల్లి, అక్టోబర్7(నినాదం):** విశాఖలో జగన్ రోడ్‌షాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఇటీవలి కరూర్ ఘనట దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం నుంచి మాకవరపాలెం వరకూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి ఇవ్వలేమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రకటించారు. మాకవరపాలెంలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించడానికి ఈ నెల 9వ తేదీన జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ విశాఖ నుంచి మాకవరపాలెం వరకు 63 కిలో మీటర్ల జాతీయ రహదారిపై కాన్వాయ్‌తో రావడానికి వైసీపీ శ్రేణులు అనుమతులు కోరినట్లు తెలిపారు. విశాఖ నుంచి మాకవరపాలెం వరకు హెలికాప్టర్‌పై మాజీ సీఎం జగన్ వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలో కూడళ్ల వద్ద జన సమీకరణ చేసే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్గంలో మాజీ సీఎం జగన్ పర్యటించేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసి జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చేలా అనుమతి ఇచ్చామన్నారు. తమిళనాడులో ఇటీవల విజయ్ నిర్వహించిన రోడ్ షోలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, వందమందికి పైగా గాయపడ్డారని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్ట కరమైన సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందులో భాగంగానే మాజీ సీఎం జగన్ 63 కిలోమీటర్ల మేర కాన్వాయ్‌తో ప్రయాణించేందుకు అనుమతిని నిరాకరించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనపై ఉత్కంఠకు తెరలేపింది. రోడ్డు మార్గం ద్వారా మెడికల్ కాలేజ్ పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి లభించలేదు. తమిళనాడు కరూర్‌లో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా జగన్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రకటించారు. జగన్ టూర్ కోసం భారీ జన సమీకరణ జరుగుతున్నందున 63 కిమీ రోడ్డు మార్గం ద్వారా వెళ్లేందుకు అవసరమైన భద్రత కల్పించడం కష్టం అని ఎస్పీ అన్నారు. హెలికాప్టర్ ద్వారా మెడికల్ కాలేజ్ పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తామని చెప్పారు.

# పైడితల్లి సిరిమానోత్సవం ప్రారంభం

**వేడుకలో పాల్గొన్న ప్రముఖులు**

**బొత్స దంపతులకు తప్పిన ప్రమాదం**

**విజయనగరం, అక్టోబర్7(నినాదం):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం ఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ అమ్మవారి సిరిమాను ముందుకు సాగుతోంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు. ఇదిలావుంటే పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపి బెల్లం చంద్రశేఖర్ కూర్చుకున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త బొత్స సత్యనారాయణ కుటుంబానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. బొత్స కుటుంబం విజయనగరంలో శ్రీ పైడితల్లి సిరిమానోత్సవం చూస్తుండగా వేదిక కూలింది. బొత్స కుటుంబంకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయగా.. సిరిమానోత్సవం ప్రారంభమైన కాసేపటికే వేదిక ఒక్కసారిగా కూలింది. ఈ ఘటనలో బొత్స కుటుంబ సభ్యులకు ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిరిమానోత్సవ తిలకానికి ప్రత్యేకంగా అర్బన్ బ్యాంక్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన వేదిక అకస్మాత్తుగా కూలిపోయింది. శ్రీ పైడితల్లి సిరిమానోత్సవంలో వేదిక కూలడంతో ఎస్సై అశోక్, మరో చిన్నారికి గాయాలు అయ్యాయి. ఇద్దరిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. బొత్స కుటుంబ సభ్యులు కూర్చున్న ముందర వేదిక ఒక్కసారిగా కూలింది. దాంతో బొత్స, ఆయన సతీమణి ఝాన్సీ లక్ష్మి ఒక్కసారిగా షాక్ అయ్యారు. అక్కడికి సెక్యూరిటీ రాగా.. తనకు ఏమీ కాలేదని, కింద పడిన వారికి సాయం చేయండని బొత్స సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాసిరకంగా వేదిక ఏర్పాటు చేశారని వైసీపీ నేతలు ఆరోపణలు చేశారు. సిరిమానోత్సవానికి అనుగుణంగా ఏర్పాటైన వేదిక మౌలికంగా బలహీనంగా ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని పలువురు విమర్శిస్తున్నారు.

## రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన

**ఎవరు ఆపుతారో చూస్తాం**

**పోలీసులు భద్రత ఇవ్వకుంటే కార్యకర్తలు వస్తారు**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరిక**



**అనకాపల్లి, అక్టోబర్7(నినాదం):** రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎవరు అవుతారో చూస్తాం. రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన సాగి తీరుతుందన్నారు. మీరు సెక్యూరిటీ ఇవ్వలేకపోతే జగన్మోహన్ రెడ్డిని కాపాడుకునే బాధ్యత వైసీపీ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. హెలికాప్టర్ కోసం పర్మిషన్ పెడితే పరిశీలిస్తామని పోలీసులు చెప్పడంపై నాకు వ్యక్తిగతంగా అనుమానాలు ఉన్నాయి. ముందు లేని అనుమతులు ఇప్పుడు ఎందుకు ఇస్తాం అంటున్నారు అనేది మా డౌట్. పోలీసులు ప్రేమలేఖలు రాయడం మానేసి జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తే సహకరిస్తాం. మెడికల్ కాలేజ్ గురించి వక్ర వ్యాఖ్యలు చేస్తున్న తాగుబోతులు, తిరుగుబోతు పెద్దలకు జగన్ గట్టిగా సమాధానం చెబుతారు' అని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 9వ తేదీన వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి మాకవరపాలెం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. విశాఖ నుంచి మాకవరపాలెం మెడికల్ కళాశాల వరకు వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో రోడ్డు మార్గాన వెళ్లేందుకు అనుమతి ఎస్పీ తుహీన్ సిన్హా ఇవ్వలేదు. హెలికాప్టర్ ద్వారా వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తాం అని, మాకవరపాలెంలో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు ఎటువంటి ఇబ్బంది లేదు అని ఎస్పీ అంటున్నారు. ఎస్పీ తుహీన్ సిన్హా ప్రకటనపై వైసీపీ స్పందించింది. అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్ జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. ఖచ్చితంగా మెడికల్ కాలేజ్ పరిశీలన కోసం తమ అధ్యక్షుడు వెళతారు అని తెలిచి చెప్పారు.

## ప్రేమ వివాహం యువకుడి ప్రాణాలు బలిగొంది

**గుంటూరు, అక్టోబర్7(నినాదం):** 'ప్రేమ వివాహం' మరో యువకుడి ప్రాణాలను బలిగొంది. ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు యువకుడిపై యువతి సోదరుడు కత్తులతో దాడి చేసి హతమార్చాడు. ఈ ఘటన గుంటూరు జిల్లా పొన్నూరు రోడ్‌లో చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న లాలాపేట పోలీసులు.. మృతదేహాను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యువతి సోదరుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ శాఖలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేస్తోన్న కుర్రా గణేశ్ అనే యువకుడు కొలకలూరుకి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి తరవాత రక్షణ కోరుతూ గుంటూరులోని నల్లపాడు పోలీసులను గణేశ్ ఆశ్రయించాడు. దాంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిచి మాట్లాడారు. తన సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడని గణేశ్‌పై యువతి సోదరుడు కక్ష పెంచుకున్నాడు. అంతా సద్దుమణిగిందని అనుకునే లోపే యువతి సోదరుడు తన ఇద్దరు స్నేహితులతో కలిసి కత్తులతో గణేశ్‌పై దాడి చేసి చంపేశాడు. ఈ ఘటనతో గణేశ్ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## ఉప్పాడ మత్స్యకార సమస్యలు

**పరిష్కారం కోసం కమిటీ వేసిన ప్రభుత్వం**

**అమరావతి, అక్టోబర్7(నినాదం):** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పరిశ్రమలు, మత్స్య శాఖ కమిషనర్లు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉంటారు. వీరితోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్ ద్వారా నామినేట్ అయ్యే మత్స్యకార వర్గానికి చెందిన సభ్యులు ఈ కమిటీలో ఉండనున్నారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ కమిటీ కృషి చేయనుంది. మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

ఎడిటోరియల్

## న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అవసరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశించాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిన నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోయి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవాయి వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కోల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్త రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

## 60కోట్ల మోసం కేసులో విచారణ
### ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి



**ముంబై,అక్టోబర్7(నినాదం):** ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది.కొన్నికీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధు ల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

## 4వ అతి పెద్ద గగన శక్తి
### ఇండియన్ ఏయిర్ ఫోర్స్
(08 అక్టోబరు "భారత వైమానిక దళ దినోత్సవం" సందర్భంగా)

దేశ భూతల సరిహద్దుల్లో ఇండియన్ ఆర్మీ, సముద్ర జలాలు/తీర ప్రాంతాల కాపలాలో భారత నావికాదళం, గగనతల నిఘా నేత్రంగా భారతీయ వైమానిక దళం అనబడే త్రివిధ దళాలు అనుక్షణం దేశ భద్రతలో కీలకపాత్రను పోషిస్తున్నాయి. గగన తలంలో భరతమాత రక్షణ కవచంగా విశిష్ట సేవలు అందిస్తూ, ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన రక్షణ శక్తిగా భారతీయ వైమానిక దళం లేదా వాయుసేన (ఇండియన్ ఏయిర్ ఫోర్స్) పేరొందింది. బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్‌ను లొంగదీసుకోవడమే లక్ష్యంగా 08 అక్టోబర్ 1932 రోజు భారత వైమానిక దళం ఏర్పాటు చేయబడింది. ప్రతి ఏట 15 జనవరి రోజు భారతీయ ఆర్మీ దినోత్సవం, 04 డిసెంబర్ రోజు భారతీయ నావికాదళ దినోత్సవాలను నిర్వహించుకుంటున్నాం. వీటి కి తోడుగా 07 డిసెంబర్ రోజు భారతీయ సాయుధదళాల దినోత్సవం (ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్ డే) నిర్వహిస్తున్నారు. భారత ద్వీపకల్పంలో మూడు వైపుల సముద్ర జలాలు, నాలుగవ వైపు ఉత్తరాన హిమాలయ పర్వతాలు పెట్టని గోడల్లా దేశానికి సహజ రక్షణను కల్పిస్తున్నాయి.

4వ అతి పెద్ద వాయుసేన - ఇండియన్ ఎయిర్ ఫోర్స్ :

ప్రపంచంలో 4వ అతి పెద్ద వాయుసేనగా (అమెరికా, రష్యా, చైనా) నిలిచిన భారతీయ వాయుసేన నినాదంగా "టచ్ ది స్కై విత్ గ్లోరీ (గౌరవం లేదా కీర్తితో ఆకాశాన్ని తాకుదాం)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. భారతీయ వైమానిక దళంలో ఏడుకమాండ్ విభాగాలతో (47 వింగ్స్,19 ఫార్వర్డ్ బేస్ సపోర్ట్ యూనిట్స్) 1,70,000 మంది సుశిక్షితులైన సైనికులు, 1,500 ఏయిర్ క్రాఫ్టులు రక్షణ బాధ్యతలను నిర్వరిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీం కమాండర్‌గా, ఆపరేషనల్ అధిపతిగా ఏయిర్ ఛీఫ్‌లనాయకత్వంలో సేవలు అందిస్తున్న వాయుసేన ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉన్నది.గగన సీమలో నిరంతరం గస్తీ తిరగడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవిం చినపుడు పౌర సమాజాన్ని రక్షించడం అనే ప్రధాన విధులను కూడా వాయుసేన సమర్థవంతంగా నిర్వహిస్తున్నది. భారత వాయుసేనలో అత్యాధునిక ఆయుధ సంపత్తిలో భాగంగా మిగ్ విమానాలు, సుఖోయ్, తేజాస్, జాగ్వార్, బోయింగ్ 707, హెలికాప్టర్లు, మెసైల్స్ లాంటివి అనేకం ఉన్నాయి.భారత వాయుసేన పాల్గొన్న ముఖ్య సంక్షోభాలు లేదా యుద్ధాల్లో ఇండో-చైనా వార్ (1962), ఆపరేషన్ కాక్టస్(1988), ఆపరేషన్ విజయ్(1961, 1999), కార్గిల్ వార్ (1999), ఇండో-పాక్ వార్ (1947, 1965, 1971, 1999), కాంగో క్రైసిస్(1960-65), ఆపరేషన్ పూమలై(1987), ఆపరేషన్ పవన్(1987), ఆపరేషన్ మేఘదూత్(1984), గోవా దండయాత్ర (1961) లాంటివి పేర్కొనవచ్చు.ఆపరేషన్ సిందూర్ పోరాటంలో భాగంగా భారత త్రివిధదళాలు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించడం, పాక్ కాళ్ల బేరానికి రావడం చూసాం, త్రివిధ దళాలను చూసి గర్వపడ్డాం. అసాధారణ వీరత్వానికి ప్రతీకలుగా మన వైమానిక దళాలు అపార శక్తిని ప్రదర్శిస్తూ, దేశాన్ని కంటికి రెప్ప వలె కాపాడడంలో విజయవంతం కావడం హర్షణీయం. మన త్రివిధ దళాలకు సావాసం చేస్తూ జై జవాన్, జై కిసాన్, జై హింద్ అంటూ దిక్కులు పిక్కటిల్లే విధంగా నినదిదాం.

**- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఘంటసాల కంఠాన్ని పరిచయం చేసిన పేకేటి



### నేడు పేకేటి శివరాం జయంతి

*ఒక అవకాశం మనిషి జీవితాన్నే మార్చేస్తుంది. అలాంటి పోయిందనుకున్న అవకాశం ఘంటసాల మాస్టారుకు దొరికి ఆయనను మహా గాయకునిగా చిత్రసీమ నేపథ్య మకుటం లేని మహారాజుగా నిలిపింది. అలాంటి అవకాశాన్ని ఘంటశాలకు కల్పించింది నాటి నటునిగా పరిచితులైన పేకేటి శివరాం. 1944లో ఘంటసాల సినిమాలో పాటలు పాడాలని మద్రాసు వచ్చి ప్రతిభా పిక్చర్స్ సంస్థ అధిపతి ఘంటసాల బలరామయ్య వద్ద చేరి 'సీతారామ జననం' చిత్రంలో వేషాలు వేసేందుకు నెలజీతంపై ఒప్పందం చేసుకుని, హెచ్.ఎం.వి లో రికార్డులు పాడాలని ప్రయత్నాలు చేశారు. అయితే లంకా కామేశ్వరరావు అనే అధికారి ఆయనకు ఆడిషన్ నిర్వహించి, గొంతు మైకుకు పనికిరాదని పంపి వేయడం జరిగింది. కానీ ఆ కంఠం పేకేటికి నచ్చింది. ఘంటసాల కంఠాన్ని తిరస్కరించిన కామేశ్వరరావు సెలవులో వెళ్ళినపుడు పేకేటి ఘంటసాలను పిలిపించి "నగుమోమునకు నిశానాథ బింబము" అనే చాటు పద్యాన్ని, రతన్ రావు రచించిన "గాలిలో నా బ్రతుకు తేలిపోయిన దోయి" అనే పాటను పాడించి రికార్డు చేసి విడుదల చేశారు. శివరాం అంచనాను నిజంచేస్తూ ఆ రికార్డు అద్భుతంగా అమ్ముడు పోయింది. తన ప్రతిభను గుర్తించిన పేకేటికి ఘంటసాల ఎప్పుడూ పేకేటికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వుండేవారు.*

ఘంటసాల గొంతు రికార్డింగు కు సరిపోదని పంపించిన తరుణంలో...ఆనాడు పెకేటి సంచలన నిర్ణయం తీసుకుని, ఘంటసాల చేత హెచ్ ఎం వి సంస్థ లో రికార్డు స్వయంగా చేయించి, ప్రచారం చేయించక పోతే నేడు ఘంటసాల గళం వినే అవకాశం ఉండేది కాదు. పెకేటి శివరాంను తెలుగు సినీ విజ్ఞాన సర్వస్వం అని అంటుంటారు. పేకేటి కి సినిమా నిర్మాణం మీద వివిధ విభాగాల, అంశాల మీద లోతైన పరిజ్ఞాన ముంది. తెలుగు చిత్రసీమలో అగ్రనటులైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లకు అత్యంత సన్నిహిత మిత్రుడుగా, సలహాదారుగా పేకేటి మన్ననలు పొందారు. తెగించి ఘంటసాల చేత పాడించిన రికార్డులకు విశేష ప్రచారమిచ్చి, సినీ నేపథ్య గాయకుడిగా నిలదొక్కు కునేందుకు కృషిచేసిన స్నేహశీలి పేకేటి. కన్నడ కంఠీరవుడు రాజకుమార్ కు కూడా అత్యంత ప్రీతిపాత్రుడైన దర్శకుడు పేకేటి. నటుడుగా రాశిలో తక్కువ చిత్రాలలో నటించినా తనదైన 'మార్కు'ని ఎప్పుడూ నిలబెట్టు కుంటూనే వచ్చారు.

పేకేటి శివరాం అసలుపేరు పేకేటి శివరామ సుబ్బారావు. పుట్టింది అక్టోబరు 8, 1918న భీమవరం దగ్గరలోని పేకేరు గ్రామంలో. ఆయన తల్లిదండ్రులు రాజేశ్వరమ్మ, కృష్ణమోహన్. కాలేజీలో చదివే రోజుల్లోనే పత్రికలకూ శివరాం వ్యాసాలు రాసేవారు. ఆయన రాసిన వ్యాసాలు 'నెరజాణ', 'మాధురి' వంటి పత్రికల్లో ప్రచురితమయ్యేవి. శివరాం మంచి క్రీడాకారుడు కూడా. కాలేజీలో ఆయన ఫుట్ బాల్ చాంపియన్. సంగీతం మీద మక్కువ యెక్కువ కావడంతో హార్మోనియం, జలతరంగిణి వంటి వాద్యాలను వాయించడంలో తర్ఫీదు పొందారు. పద్యాలు బాగా పాడేవారు. నాటకాలు వేసేవారు.



శ్రమజీవి' అనే పత్రిక సంపాదకుడు జైలుకు వెళితే ఆపద్ధర్మంగా ఆ పత్రిక సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. అందులో పేకేటి సినిమాల మీద రాసే సమీక్షలు నిష్కర్షగాను, విమర్శనాత్మకంగాను ఉండేవి. ఇంటూరి వెంకటేశ్వరరావు ఆ పత్రికా నిర్వహణ బాధ్యతలు చూస్తుండేవారు. ఇంటూరి తప్పుకున్న తరవాత ఆ పత్రికా సంపాదకత్వ బాధ్యతలను పేకేటి నిర్వహిస్తూ వచ్చారు. బెంగుళూరు కేంద్రంగా 'సినిమా ఫ్లేమ్' అనే సినీ పత్రిక విడుదలయ్యేది. ఆ పత్రికకు మద్రాసు ప్రతినిధిగా పేకేటి పనిచేశారు. పేకేటి రాసే సినీ సమీక్షలు అందరినీ ఆకర్షించేవి. ఆరోజుల్లో డిటెక్టివ్ నవలలకు కూడా మంచి డిమాండ్ వుండేది. పేకేటి 'భగవాన్' అనే డిటెక్టివ్ పేరుతో పద్దెనిమిది నవలలు రాశారు.

బెంగుళూరు సినీ పత్రికకు పనిచేస్తున్నప్పుడే పేకేటికి 'హిస్ మాస్టర్స్ వాయిస్' (హెచ్.ఎం.వి) గ్రామఫోను సంస్థలో తెలుగు విభాగం ఆర్కెస్ట్రా ఇన్‌చార్జిగా ఉద్యోగం వచ్చింది. వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో 'శాంతి' (1952) చిత్రం నిర్మించినప్పుడు అందులో పేకేటికి 'టామ్ టామ్' అనే జర్నలిస్టు పాత్రను పోషించే అవకాశం వచ్చింది. 1953లో దర్శక నిర్మాత కె.ఎస్. ప్రకాశరావు ప్రకాష్ ఆర్ట్స్ సంస్థ మీద నిర్మించిన 'కన్నతల్లి' చిత్రంలో పేకేటి 'శర్మ' పాత్రను పోషించారు.

సంగీత దర్శకుడు పెండ్యాల ఇందులో 'పెరుమాళ్ళు' అనే పాత్ర పోషించడం విశేషం. అలాగే యక్షగానంలో నృత్యం చేసిన రాజసులోచనకు, గాయని సుశీలకు కూడా ఇది తొలి చిత్రమే. దేవదాసు' చిత్రం విడుదలైంది. అందులో అక్కినేనికి స్నేహితుడు 'భగవాన్' గా పేకేటి అపూర్వంగా నటించాడు. వద్దంటే డబ్బు' చిత్రంలో పేకేటి ఎన్.టి. రామారావు ప్రాణమిత్రుడు 'రామ్' అనే కవి పాత్ర పోషించారు. జమున పేకేటికి జంటగా నటించింది. కన్యాశుల్కం' (1955)లో పోలీసు కానిస్టేబుల్ గాబీ అదే సంస్థ నిర్మించిన 'చిరంజీవులు' చిత్రంలో 'రత్నం' అనే విలన్ పాత్రలోను నటించి తన ప్రతిభను చాటుకున్నారు. అంజలీ పిక్చర్స్ వారు వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో నిర్మించిన 'అనార్కలి' చిత్రంలో, 'సువర్ణసుందరి' లోకూడా పేకేటి హాస్యపాత్రలో నటించారు. చిత్తజల్లు పుల్లయ్య దర్శకత్వం వహించిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవాంతకుడు' లో పేకేటి (వి)చిత్రగుప్తుడు పాత్ర పోషించి మెప్పించారు. 'భీష్మ' (1962) చిత్రంలో విచిత్ర వీర్యుడుగా నటించారు. భాగ్యరేఖ, పాండురంగ మహాత్మ్యం, పెళ్లినాటి ప్రమాణాలు, ఇల్లరికం, జయభేరి, గులేబకావళి కథ, గాలిమేడలు, బభ్రువాహన, మురళీకృష్ణ, వెలుగునీడలు వంటి చిత్రాలలో మంచి పాత్రలు పోషించారు. తరవాత పేకేటి శివరాం కన్నడ సినిమాలలో బిజీ అయిపోయారు. తెలుగు, కన్నడ, తమిళ చిత్రాలలోఅటు హాస్యనటుడిగా, ఇటు క్యారక్టర్ నటుడిగా వంద సినిమాలకు పైగా నటించారు. చుట్టరికాలు' (1968) పేరుతో పునర్నిర్మించిన చిత్రానికి కూడా పేకేటి శివరాం స్క్రీన్ ప్లే సమకూర్చి దర్శకత్వం వహించారు.1969లో 'పునర్జన్మ' అనే చిత్రాన్ని నిర్మించగా, ఆ చిత్రానికి కూడా పేకేటి దర్శకత్వం వహించారు. ఎన్.టి. రామారావు ఎన్.ఎ.టి బ్యానర్ మీద 1972లో 'కులగౌరవం' పేరుతో తెలుగులో పునర్నిర్మించగా, ఆ చిత్రానికి పేకేటి శివరాం దర్శకత్వం వహించారు. పేకేటి దర్శకత్వం వహించిన కన్నడ చిత్రాల్లో ఏడు సినిమాలు సిల్వర్ జుబిలీలు, గోల్డన్ జుబిలీలు జరుపుకున్నాయి. అలాగే తెలుగులో 'భలే అబ్బాయిలు' చిత్రానికి కూడా పేకేటి దర్శకత్వం వహించారు. పేకేటి 2006 డిసెంబర్ 30 తేదీన చెన్నైలో మరణించాడు

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# దేశం నివ్వెర పోయే ఘటన
### చీఫ్ జస్టిస్‌పై దాడి అత్యంత హేయం



**న్యూఢిల్లీ,అక్టోబర్7(నినాదం):** దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై మదం తలకెక్కించుకున్న ఓన్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి.ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓన్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్ప డడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచా రణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడ టాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసు కొని పోలీసులకు అప్పగించక పోయివుంటే.. దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యూడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడిం పజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ

వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు.జస్టిస్ గవాయ్‌పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమా నపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్యఅధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూ ర్వకంగా డుమ్మా కొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయా ల్సి వచ్చింది. కర్తవ్య కార్యాచరణెళి వైవిధ్యభరిత భారతావనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.


### జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు
# భారీ షాక్
### కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు
### ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు



**హైదరాబాద్,అక్టోబర్7(నినాదం):** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్‌రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈమేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# బంగారం ధరలు మరింత ప్రియం

హైదరాబాద్,అక్టోబర్7(నినాదం): బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.



# ప్రపంచ గతిని మారుస్తున్న రోబోటిక్ టెక్నాలజీ

రోబోట్ లకు సంబంధించి వాటి నమూనా తయారీ అనువర్తనం నిర్మాణం అమరికకు సంబంధించిన సాంకేతిక శాస్త్రాన్ని రోబోటిక్స్ అంటారు. ఇంజనీరింగ్ విభాగాలైన మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్, మొదలైన వాటి పరస్పర ఆధారిత విభాగంగా రోబోటిక్స్ కు ప్రత్యేక గుర్తింపు పొందింది. రోబోట్లను వివిధ అవసరాల రిత్యా ఏ రూపంలో అయినా రూపొందించవచ్చు కొన్ని రకాల రోబోలు పూర్తిగా మానవ రూపాన్ని పోలి ఉంటున్నాయి .ఫలితంగా మానవులు చేసే కొన్ని రకాల పనులను అదే రీతిలో చేయగల సౌలభ్యం ఈ యంత్రాలకు సమకూరింది. మానవుడి మాదిరిగానే నడవడం వస్తువులను పైకి ఎత్తడం మాట్లాడడం జ్ఞాపకశక్తి కలిగిన రోబోటిక్ యంత్రాలు ప్రస్తుతం విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. ప్రకృతి నుంచి ప్రేరణ పొంది రూపొందించిన రోబోట్ లో తమ సేవలను అందిస్తున్నాయి. వీటిని" జీవ ప్రేరేపిత రోబోటిక్ యంత్రాలుగా పిలుస్తున్నారు". ప్రపంచంలో ప్రస్తుతం రోబోటిక్స్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంగా ప్రసిద్ధిగాంచింది. సాంకేతిక అభివృద్ధి ఫలితంగా రోబోట్ లకు చెందిన పరిశోధన అభివృద్ధి వేగవంతమైంది. దీని పర్యవసానంగానే గృహ అవసరాలు వాణిజ్య మిలిటరీ అవసరాలకు దోహదపడే పలు రకాల రోబోట్ లు తయారీ సు లభసాధ్యమైంది. మానవుడు పనిచేయలేని భయానికి పరిస్థితుల్లో తమ సేవలను అందించగల తయారీ నేడు సాధ్యమైంది. పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేయడం అస్థిర పరిస్థితుల్లో ఉన్న వాటిని కాపాడడం గనుల అన్వేషణలో సముద్రాల్లో మునిగిపోయిన అన్వేషణలో సైతం రోబోలను ఉపయోగిస్తున్నారు. టీచింగ్ మెథడ్ గా వినియోగించే రోబోలను స్టీమ్ రోబోట్లుగా పరిగణిస్తున్నారు. రోబోటా అనే లాటిన్ పదం నుండి రోబోట్ ఏర్పడింది. దీనికి అర్థం శ్రామికుడు. రోబోటిక్స్ అనే పదం రోబోట్ అనే పదం నుండి ఉద్భవించింది. ఈ పదాన్ని ఈపెక్ అనే చెక్ రచయిత పరిచయం చేశాడు. 1948లో నార్బెట్టు విన్నర్ అనే శాస్త్రవేత్త ప్రయోగాత్మకంగా రోబోటిక్స్ నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక సూత్రాలను సైబర్నటిక్స్ అనే పేరుతో ప్రతిపాదించాడు. అయితే పూర్తిస్థాయిలో స్వయం ప్రతిపత్తితో పని చేయగలిగిన రోబోట్లను 20వ శతాబ్దం రెండవ అర్థ భాగంలో రూపొందించబడ్డాయి. ప్రస్తుతం వాడుకలో ఉన్న రోబోట్లు మిలటరీ రోబోట్లు, వ్యవసాయ రోబోట్లు, లేదా ఆ గ్రోబోట్లు, గృహ అవసరాల రోబట్లు, మెడికల్ రోబోట్లు, సర్జికల్ రోబోట్స్, రోబోట్స్ బయో రోబోట్స్ రోబోట్స్ ఫార్మసీ రోబోట్లు ఫిక్షన్ రోబోట్స్ నానో రోబోట్స్. మిలిటరీ రోబోట్స్: యుద్ధ క్షేత్రాల్లో సైనికులకు బదులు స్వయం ప్రతిపత్తితో వ్యవహరించే రోబోట్లను వాడటం వల్ల సైనికుల అమూల్యమైన ప్రాణాలను కాపాడగడుగుతున్నాం. భవిష్యత్తులో యుద్ధ క్షేత్రాల్లో సైనికుల



కార్యకలాపాలు అన్ని రోబోట్లే నిర్వర్తించగలవు. ప్రపంచంలోనే పలు అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాలు తమ సైనిక సంపత్తిని కాపాడుకునే క్రమంలో రోబోటిక్ సైనికులను రోబోటిక్ సైనికులను రోబోటిక్ ఆయుధ సంపత్తిని సమకూర్చుకుంటున్నాయి. 1.అమెరికా సైన్యం కోసం అయ్యే పయనీర్ ఆర్క్యూ ప్రిడేటర్ పేర్లతో మానవ రహిత విమానక వాహనాలను రూపొందించింది. గగనతల నుంచి భూతలానికి ప్రయోగించగల రక్షిప్తను అమర్చి కమాండ్ సెంటర్ నుంచి ఈ వాహనాలను ప్రయోగిస్తుంది. 2. ఇరాన్ దేశం షాహీద్ 129 అనే మానవ రహిత యుద్ధ విమానాన్ని రూపొందించింది. 3. అంతర్జాతీయ రోబోటిక్ కంపెనీ ఐ రోబోట్ రూపొందించిన ప్యాక్ బాట్ ఇరాక్ అఫ్ఘానిస్థాన్లలో వినియోగించడానికి ఎటువంటి రోబోట్లను రూపొందించారు. 4. ప్రస్తుతం గాజా సరిహద్దు వెంబటి గస్తీ నిర్వహించడానికి యుద్ధ పోరాటాల్లో పాల్గొనడానికి ఇజ్రాయిల్ కు "గురడిఎంకి" అనే మానవ రహిత భూతల రోబోట్ ను ఉపయోగిస్తుంది. 5. అమెరికా సైన్యం కోసం ఎక్స్పొనెంట్ ఇన్ కార్పొరేషన్ అనే సంస్థ బహుళ కార్యక్రమాల్లో వినియోగించే దూరం నుంచి నియంత్రించే రోబో మార్క్ బోర్డ్ రూపొందించింది. ఇది అమెరికా సైన్యం ఉపయోగిస్తున్న రాపిడ్ ఎక్విప్టింగ్ ఫోర్స్ ఆ పేరుగాంచింది. 6. అమెరికా తీర ప్రాంత దళాల కోసం రూపొందించిన కీలక మానవ రహిత భూతల వాహనం "గ్లాడియేటర్" దీని తీర ప్రాంతల నివారణలో సైన్యానికి సహకరించడానికి నిఘా పర్యవేక్షణ దాడి దర్శనం పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి రూపొందించారు. 7. 2005 నుండి ప్రయోగాత్మకంగా సొంతంగా పనిచేసే రోబోటిక్ ఐదవ స్థానం అమెరికా అభివృద్ధి పరుస్తోంది. రూటర్ క్రాఫ్ట్ స్పైనర్ సిస్టం గా పిలవబడే ఈ ఆయుధ వ్యవస్థను స్వయం చాలిత మానవ రహిత హెలికాప్టర్లకు అను సాధించారు. పట్టణ ప్రాంతాల్లోనిర్వహించే యుద్ధ కార్యకలాపాల్లో ఇతర విమాన దాడుల్లో వీటిని ఉపయోగించవచ్చు ఈ కోవకు చెందింది డ్రాగన్ రన్నర్ అనే 20 పౌండ్ల బరువైన మిలటరీ రోబోట్. 8. భారత సైనిక అవసరాల కోసం ఆయుధ వ్యవస్థలను రూపొందించే భారత రక్షణ రంగా పరిశోధనా సంస్థ "దక్ష" అనే విద్యుత్ చాలిత రిమోట్ కంట్రోల్డ్ రోబోట్ ను రూపొందించింది. ఇది పేలుడు పదార్థాలను యుద్ధ క్షేత్రంలో అమర్చగలదు. శత్రుదేశాల అమర్చిన పేలుడు పదార్థాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయగలదు. 9. నాసా శాస్త్రవేత్తలు అంతరిక్ష యోమగాములకు ప్రత్యామ్నాయంగా పనిచేయగల హ్యూమన్ రోబోట్లను రోబోనాట్ పేరుతో రూపొందించారు. ఇవి అంతరిక్షంలో హోమగాములు నిర్వహించే అంతరిక్ష పరిశోధన వివిధ కు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో భారతదేశమే గాక ప్రపంచంలోని ప్రతి దేశము ప్రస్తుతం ఎలాంటి పరిస్థితుల్లో ఆయన ఎటువంటి అవసరాల కైనా ఉపయోగించుకునేలా రోబోట్ లు రూపొందించబడుతున్నాయి. ముఖ్యంగా మానవుడు చేయలేని పనులు ప్రమాదకర పరిస్థితిలో సైతం వీటి సేవలు చెప్పుకోదగ్గవి పేలుడు పదార్థాలను గుర్తించడం వాటిని నిర్వీర్యం చేయడం అత్యంత వేడి వాతావరణం కలిగిన తయారీ పరిశ్రమలో కార్మికులుగా సూచించిన ప్రాంతాల్లోనూ వీటి సేవలను ప్రస్తుతం విరివిగా ఉపయోగించుకోవచ్చు. ప్రపంచం సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో రోబోటిక్ సేవలు భారతదేశానికే కాక ప్రపంచానికి ప్రస్తుతం అత్యవసరంగా మారుతుంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు భారత్ కు ఈ రోబోటిక్ టెక్నాలజీ సేవలు ఎంతైనా అవసరం ఉంది. ఇటీవల సంభవించిన ఆపరేషన్ సింధూర్ పరిణామాలు, తదితర పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశానికి రోబో టెక్నాలజీ సేవలు ఎంతైనా అవసరం ఉంది.

**-పందిరి శ్రీనివాసులు. ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజే (జర్నలిజం), పిజిడిసిజే (జర్నలిజం) (ఉస్మానియా యూనివర్సిటీ).**

# ఖరీదైన ఫేషియల్స్‌తో పనిలేదు

## ఇంట్లోనే ముఖం మెరిపించే సులభ చిట్కాలు

**ప్రతి మహిళా అందంగా, ప్రత్యేకంగా కనిపించాలని కోరుకుంటుంది. సాధారణంగా పండుగల సమయంలో లేదా ఉపవాసం ఉన్నప్పుడు చర్మం పొడిబారడం, కాంతి కోల్పోవడం జరుగుతుంది. ఈ సమస్యలను నివారించడానికి మహిళలు తరచుగా ఖరీదైన ఫేషియల్స్ వైపు మొగ్గు చూపుతారు. అయితే ఇంట్లోనే కొన్ని సాధారణ పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు సహజమైన సౌందర్యాన్ని పొందవచ్చు. పండుగకు కొద్ది రోజులే మిగిలి ఉన్న ఈ తరుణంలో ఇంట్లో దొరికే వాటితోనే ముఖాన్ని చంద్రుడిలా మెరిపించుకునేందుకు ఈ చిట్కాలు ఉన్నాయి. వాటి గురించి కొన్ని విషయాలు ఈ ఆర్టికల్లో తెలుసుకుందాం.**



పసుపు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉండి.. చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. పాలు చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతాయి. ఒక టీస్పూన్ పసుపు, రెండు టీస్పూన్ల పాలు కలిపి పేస్ట్ చేసి 10-15 నిమిషాలు ఉంచి గోరువెచ్చని నీటితో కడగాలి. ఇది ఉపవాసం వల్ల వచ్చే పొడిదనాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నిమ్మరసం చర్మాన్ని ప్రకాశవంతం చేయగా.. తేనె తేమను అందిస్తుంది. ఒక్కో టీస్పూన్ నిమ్మరసం, తేనె కలిపి ముఖానికి సున్నితంగా అప్లై చేయాలి. 5-10 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగితే చర్మానికి తాజాగా అనిపిస్తుంది. ఓట్మీల్ స్క్రబ్ చనిపోయిన చర్మాన్ని తొలగించి.. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. రెండు టేబుల్స్పూన్ల ఓట్స్, ఒక టేబుల్స్పూన్ పెరుగు, చిటికెడు పసుపు కలిపి స్క్రబ్ తయారు చేయాలి. దీనిని 5-7 నిమిషాలు ముఖంపై సున్నితంగా మసాజ్ చేసి కడగాలి.

ఇది మేకప్ వేసుకోవడానికి చర్మాన్ని సిద్ధం చేస్తుంది. ఇంకా ఉపవాసానికి ముందు రోజు లేదా ఆ రోజు సమయం తక్కువగా ఉంటే.. కొబ్బరి నూనెతో ఐదు నుంచి పది నిమిషాలు ముఖాన్ని మసాజ్ చేయాలి. ఇది చర్మం నిర్జలీకరణానికి గురికాకుండా కాపాడుతుంది. మిగిలిన రోజుల్లో ప్రతి రాత్రి నిద్రపోయే ముందు కొబ్బరి నూనెను ముఖానికి, మెడకు అప్లై చేయడం వల్ల చర్మం తేమగా, కాంతివంతంగా ఉంటుంది. అంతేకాకుండా ఉపవాసానికి ముందు.. ఆ తర్వాత నీరు ఎక్కువగా తాగడం వల్ల ఆరోగ్యం, చర్మం రెండింటికీ మేలు జరుగుతుంది. నీరు చర్మాన్ని హైడ్రేట్గా ఉంచి ముఖం పొడిబారకుండా నివారిస్తుంది. ఈ చిట్కాలను పండుగకు ముందు క్రమం తప్పకుండా పాటించడం ద్వారా ఖరీదైన ఫేషియల్స్ అవసరం లేకుండానే మీ ముఖం ప్రకాశవంతంగా మెరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.



# మొటిమల్ని తగ్గించే కలబంద ప్యాక్!

**చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి..**

కావాల్సినవి:
కలబంద గుజ్జు - మూడు టేబుల్‌స్పూన్లు
పసుపు - రెండు టేబుల్‌స్పూన్లు
రోజ్ వాటర్ - రెండు టేబుల్‌స్పూన్లు
శెనగపిండి - టేబుల్‌స్పూన్

**ప్యాక్ తయారీ:**

కలబంద గుజ్జు, పసుపు, రోజ్‌వాటర్.. ఈ మూడింటినీ గ్రైండర్‌లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజ్‌వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని.. 20 నిమిషాల పాటు ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

అవని

# తక్కువగా ఒమేగా!



'అల్జీమర్స్' బాధితుల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయట. సాధారణ మహిళలతో పోలిస్తే.. చిత్తవైకల్యం ఉన్న మహిళల్లో 20శాతం తక్కువగా ఉన్నట్లు ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. 'కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్' ఆధ్వర్యంలో ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా అల్జీమర్స్ ఉన్న 306 మంది, తేలికపాటి సమస్య ఉన్న 165 మంది, ఆరోగ్యకరమైన 370 మందిని ఎంపికచేశారు. వారి రక్తంలో కొవ్వు సమ్మేళనాలైన లిపిడ్ల స్థాయిలను విశ్లేషించారు. అల్జీమర్స్‌తో బాధపడుతున్న స్త్రీలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. నిజానికి అల్జీమర్స్ వ్యాధి పురుషుల కంటే మహిళల్లో రెండు రెట్లు ఎక్కువగా కనిపిస్తుంది. మహిళల సగటు జీవితకాలం ఎక్కువ కావడం, హార్మోన్లలో తేడాలు, రోగనిరోధక ప్రతిస్పందనలు, విద్యా అవకాశాలు వంటి వివిధ అంశాలు ఈ వ్యాధి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అధ్యయనకారులు చెబుతున్నారు. అంతకుముందు జంతువులపై జరిపిన పలు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయని తెలిపారు. ఒమేగా-3 సప్లిమెంటేషన్ మెదడులోని బీటా-అమిలాయిడ్ స్థాయులను తగ్గిస్తుందని అంటున్నారు. అదే సమయంలో అల్జీమర్స్‌తో బాధపడుతున్న వృద్ధులకు ఒమేగా-3 సప్లిమెంట్లు ఇవ్వడం వల్ల.. వారి జ్ఞాపకశక్తి పనితీరు ఏమాత్రం మెరుగుపడలేదని గుర్తించారు. అందుకే, మొదటి నుంచీ ఒమేగా-3 సప్లిమెంట్లను తీసుకుంటే భవిష్యత్తులో అల్జీమర్స్ వచ్చినా.. వ్యాధి తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.





# నాలుగో రోజూ లాభాల్లో...



భారత స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగోరోజు కూడా లాభాల బాటలో పయనించాయి. ట్రేడింగ్‌లో సూచీలు సానుకూలంగా ముగిశాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ లాంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు మార్కెట్లకు కలిసొచ్చింది. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 136 పాయింట్ల లాభంతో 81,926 వద్ద స్థిరపడింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 30.65 పాయింట్లు పెరిగి 25,108.3 వద్ద ముగిసింది. కీలకమైన 25 వేల మార్కుపై నిఫ్టీ నిలదొక్కుకోవడం మార్కెట్‌లో సానుకూల సెంటిమెంట్‌ను సూచిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మార్కెట్ కొద్దిగా పతనమైన ప్రతిసారి ఇన్వెస్టర్‌లు కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. బ్రాడర్ మార్కెట్‌లు కూడా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.47 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.31 శాతం చొప్పున లాభపడ్డాయి. ఇది మార్కెట్లలో మొత్తం మీద కొనుగోళ్ల ధోరణి బలంగా ఉందని చూపిస్తోంది. రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ రియల్టీ సూచీ 1.09 శాతం లాభంతో అందరికంటే ముందుంది. ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఆటో, ఎనర్జీ రంగాల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి.


# రోజుకు 12 గంటల నిద్ర!

## ఇదే నా సక్సెస్ సీక్రెట్: టెలిగ్రామ్ సీఈఓ



స్మార్ట్‌ఫోన్ ప్రపంచాన్ని అరచేతిలో చూపిస్తుందని.. అందరూ నమ్ముతుంటే, ఫోన్ వాడకపోవడం వల్లే నేను సక్సెస్ సాధించా అని టెలిగ్రామ్ కో-ఫౌండర్, సీఈఓ పావెల్ దురోవ్ చెబుతున్నారు. లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. "రోజులో వీలైనంత సమయం.. సుమారు 11 నుంచి 12 గంటలు నిద్ర కోసం కేటాయించడానికి ప్రయత్నిస్తాను. అయితే అన్ని గంటలు నిద్రకోసం కేటాయించినా.. నిద్రపోను. మంచం మీద పడుకుని ఆలోచిస్తూనే ఉంటాను" అని దురోవ్ పేర్కొన్నారు. పడుకున్నప్పుడే.. నాకు అద్భుతమైన ఆలోచనలు వస్తాయి. తాను సోషల్ నెట్‌వర్కింగ్‌లో ఉన్నప్పటికీ.. స్మార్ట్‌ఫోన్ వాడకం చాలా తక్కువని పేర్కొన్నారు. నిద్ర లేచిన వెంటనే తన ఫోన్ చూడకుండా ఉండటానికి ప్రయత్నిస్తాను. నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా వంటివన్నీ ఒక వ్యక్తి రోజును డిసైడ్ చేస్తాయని నమ్ముతాను. జీవితంలో ఏది ముఖ్యమైనదో నిర్ణయించుకోవాలి. ఇతర వ్యక్తులు, కంపెనీ వంటివన్నీ మన జీవితంలో చాలా ముఖ్యమైనవి కాదు. ప్రతి రోజూ ఉదయం ఫోన్ లేకుండానే మీ దినచర్యను ప్రారంభించడం అలవాటు చేసుకోవాలి. వ్యాయామం చేసేటప్పుడు.. ఇతరత్రా పనులు చేసేటప్పుడు కూడా వీలైనంత ఫోనుకు దూరంగా ఉండాలి. ఫోన్ దూరంగా ఉన్నప్పుడే మీకు అద్భుతమైన ఆలోచనలు రావొచ్చని దురోవ్ చెబుతున్నారు. టెక్నాలజీ, కనెక్టివిటీ వంటి వాటికి మద్దతు ఇస్తున్నప్పటికీ.. జీవితంలో ఏది ముఖ్యమో దానికోసం సమయం వెచ్చించాలని ఆయన సూచించారు.

# ఫేస్, ఫింగర్ ప్రింట్‌తోనే పేమెంట్స్!




డిజిటల్ చెల్లింపుల స్వరూపాన్నే మార్చేసిన యూపీఐలో కీలక మార్పు రాబోతోంది. పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే చెల్లింపులు చేయగలిగే కొత్త వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేస్ రికగ్నిషన్, ఫింగర్ ప్రింట్ సాయంతో లావాదేవీలు చేసే సదుపాయానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అక్టోబర్ 8న శ్రీకారం చుట్టనుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' కథనం వెలువరించింది. ముంబయిలో జరుగుతున్న ఫిన్‌టెక్ ఫెస్టివల్ వేదికగా దీన్ని ఆవిష్కరించనుందని తెలిపింది. యూపీఐ చెల్లింపులకు పిన్‌తో పాటు ప్రత్యామ్నాయ విధానాలు కూడా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించింది. ప్రస్తుతం ఎంటర్ చేస్తున్న 4/6 అంకెల పిన్ స్థానంలో ఇతర ఆప్షన్లు కూడా ఉండాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో బయోమెట్రిక్ వివరాలతో పేమెంట్స్ చేసే సదుపాయం తీసుకురావంపై ఎన్‌పీసీఐ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఉడాయ్ డేటాబేస్‌లో ఉన్న ఆధార్ బయోమెట్రిక్ వివరాలను చెల్లింపుల కోసం వినియోగించుకోనుంది. దీనిపై ఎన్‌పీసీఐ ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఒకవేళ బయోమెట్రిక్ చెల్లింపుల వ్యవస్థ అందుబాటులోకి వస్తే పిన్‌కు ప్రత్యామ్నాయంగా మారడంతో పాటు డిజిటల్ పేమెంట్స్‌లో గణనీయమైన మార్పులు రానున్నాయి.

# 6.5 శాతానికి భారత వృద్ధి అంచనా:

## ప్రపంచ బ్యాంక్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాలను 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచుతున్నట్టు ప్రపంచ బ్యాంకు మంగళవారం వెల్లడించింది. భారతీయ వస్తు వులపై అమెరికా అధిక సుంకాలను విధిం చడంతో 2026-27లో వృద్ధి 6.3 శాతానికి పరిమితం అవుతుందని అభిప్రాయపడింది. అయితే, దేశంలో వినియోగం పటిష్టంగా ఉండటంతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని ప్రపంచ బ్యాంకు తన దక్షిణాసియా ఔట్‌లుక్‌లో పేర్కొంది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విషయంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు కార్యకలాపాలకు మద్ద తు ఇస్తాయని భావిస్తున్నారు. అయితే, అమెరి కాకు భారత్ చేసే వస్తువుల ఎగుమతుల్లో మూడింట ఒక వంతుపై 50 శాతం సుంకం విధించిన ఫలితంగా వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనాలను తగ్గించినట్టు నివేదిక తెలిపింది. ఇదే నివేదికలో 2025 ఏడాదికి గానూ దక్షిణాసియా వృద్ధి 6.6 శాతానికి చేరుకుం టుందని, 2026లో 5.8 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ప్రధానంగా భారత్‌పై అమెరికా సుం కాల ప్రభావం కీలక కారణమని నివేదిక వెల్లడించింది.






# పెట్రోల్ వాహనాలకు దగ్గరగా ఈవీ ధరలు

## 4-6 నెలల్లో సాకారం కావొచ్చు: గడ్కరీ

ప్రస్తుతం పెట్రోల్ వాహనాల ధరల కంటే విద్యుత్తు వాహనాల (ఈవీ) ధరలు అధికంగా ఉంటున్నాయి. అయితే ఈవీల తయారీ, వినియోగం అధికమవుతున్నందున వచ్చే 4-6 నెలల్లోగా ఈ రెండు రకాల వాహనాల ధరల మధ్య ధరల అంతరం గణనీయంగా తగ్గనుందని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటం మన దేశానికి ఆర్థిక భారమని, ఏటా చమురు దిగుమతులపై రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, పర్యావరణానికీ ముప్పు కలుగుతోందన్నారు. దేశ పురోగతి కోసం శుద్ధ ఇంధనాన్ని అందిపుచ్చుకోవడం కీలకమని 20వ ఫిక్కీ హైయర్ ఎడ్యుకేషన్ సదస్సులో మంత్రి తెలిపారు.రాబోయే అయిదేళ్లలో భారత వాహన పరిశ్రమను ప్రపంచంలో అగ్రస్థానానికి చేర్చడమే లక్ష్యమని గడ్కరీ స్పష్టం చేశారు. 'రవాణా మంత్రిగా బాధ్యతలు తీసుకునే నాటికి భారత వాహన పరిశ్రమ పరిమాణం రూ.14 లక్షల కోట్లుగా ఉంది. ప్రస్తుతం అది రూ.22 లక్షల కోట్లకు చేరింది. అమెరికా (రూ.78 లక్షల కోట్లు), చైనా (రూ.47 లక్షల కోట్లు) తర్వాతి స్థానంలో మనమే ఉన్నాం' అని గడ్కరీ వివరించారు. జొన్న నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా రైతులు అదనంగా రూ.45,000 కోట్లు సంపాదించారని తెలిపారు. 2027 నాటికి రహదారుల నిర్మాణంలో ఘన వ్యర్థాలను వినియోగించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చామని, తద్వారా వ్యర్థాల నుంచి సంపద సృష్టిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్యాసివ్ ఫండ్స్‌కు ఆదరణ



ప్యాసివ్ మ్యూచువల్ ఫండ్స్ పట్ల ఇన్వెస్టర్లలో అవగాహన విస్తృతం అవుతోంది. ఇందుకు నిదర్శనంగా ప్యాసివ్ ఫండ్స్ నిర్వహణలోని ఇన్వెస్టర్ల పెట్టుబడుల (ఏయూఎం) విలువ 2025 మార్చి నాటికి రూ.12.2 లక్షల కోట్లకు చేరింది. 2019 నాటికి ఉన్న రూ.1.91 లక్షల కోట్ల నుంచి ఆరు రెట్లు పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ మూడో ఎడిషన్ 'ప్యాసివ్ సర్వే 2025' ఈ వివరాలు విడుదల చేసింది. 2023 మార్చి నుంచి చూసినా ప్యాసివ్ ఫండ్స్ ఏయూఎం 1.7 రెట్లు పెరిగింది. మూడు వేల మందికి పైగా ఇన్వెస్టర్లు, ఫండ్స్ పంపిణీదారుల నుంచి అభిప్రాయాలను సర్వేలో భాగంగా మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ తెలుసుకుంది. ప్యాసివ్ ఫండ్స్ (ఇండెక్స్ ఫండ్స్/ఈటీఎఫ్‌లు) అన్నవి నిర్దేశిత సూచీల్లోని స్టాక్స్‌లోనే ఇన్వెస్ట్ చేస్తాయి. రాబడి కూడా సూచీల స్థాయిలోనే ఉంటుంది. యాక్టివ్ ఫండ్స్ మెరుగైన రాబడుల అవకాశాలను ఎల్లప్పుడూ అన్వేషిస్తూ, అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతుంటాయి. యాక్టివ్ ఫండ్స్‌తో పోల్చి చూస్తే ప్యాసివ్ ఫండ్స్‌లో ఎక్స్‌పెన్స్ రేషియో తక్కువగా ఉంటుంది.

**సర్వే అంశాలు..**

76 శాతం మంది ఇన్వెస్టర్లు తమకు ఇండెక్స్ ఫండ్స్, ఈటీఎఫ్‌ల పట్ల అవగాహన ఉన్నట్టు చెప్పడం గమనార్హం. 68 శాతం ఇన్వెస్టర్లు కనీసం ఒక ప్యాసివ్ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టారు. 2023లో ఇలాంటి వారు 61 శాతంగా ఉన్నారు. ప్యాసివ్ ఫండ్స్‌కు ఆదరణ పెరిగినప్పటికీ.. యాక్టివ్ ఫండ్స్‌పైనా కొందరు ఇన్వెస్టర్లలో అమిత విశ్వాసం కొనసాగుతోంది. ఇప్పటికీ ప్రతి ముగ్గురిలో ఒకరు యాక్టివ్ ఫండ్స్‌లోనే ఇన్వెస్ట్ చేస్తున్నారు. వీరికి ప్యాసివ్ ఫండ్స్ గురించి పెద్దగా తెలియకపోవడం కూడా ఒక కారణం. ప్యాసివ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడానికి తక్కువ వ్యయాలు కారణమని 54 శాతం మంది చెప్పారు. సులభత్వం, పారదర్శక గురించి 46 శాతం మంది ప్రస్తావించారు. 29 శాతం మంది పనితీరును కారణంగా పేర్కొన్నారు. మ్యూచువల్ ఫండ్స్ పంపిణీదారుల్లోనూ 93% మందికి ప్యాసివ్ ఫండ్స్‌పై అవగాహన ఉంది. సర్వేలో పాల్గొన్న ఇన్వెస్టర్లలో 85 శాతం మంది మూడేళ్లకు పైగా పెట్టుబడులు కొనసాగిస్తున్నారు. దీర్ఘకాలం కోసం పెట్టుబడుల ధోరణి వారిలో కనిపించింది. ఏడాది నుంచి మూడేళ్ల మధ్య పెట్టుబడులు కొనసాగిస్తున్న వారు 13 శాతంగా ఉన్నారు. 57 శాతం మంది ఇన్వెస్టర్లు సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), ఒకే విడతలో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారు. 26 శాతం మంది కేవలం సిప్‌లో, 17 శాతం ఒకే విడత పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆర్థిక స్వేచ్ఛ కోసం ఇన్వెస్ట్ చేస్తున్నట్టు 61 శాతం మంది చెప్పగా, రిటైర్మెంట్ నిధి కోసం 49 శాతం ఇన్వెస్ట్ చేస్తున్నారు.

# ఏటీసీ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

## సౌకర్యాల పరిశీలన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్7,(నినాదం):** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆల్వాల్ లోని ఐటిఐ కాలేజీలో నూతనంగా ప్రారంభించిన ఏటీసీ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ టి సి సెంటర్ లో పెండింగ్ లో ఉన్న ఏసీ ఫిట్టింగ్ కంప్యూటర్ ఇన్స్టాలేషన్ వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు సెంటర్ లో మిషనరీని తరగతి గదులను పరిశీలించారు. మొత్తము ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఎన్ని ట్రేడ్లు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఒక్కొక్క ట్రేడ్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వారికి సరిపడా బోధన సిబ్బంది ఉన్నారా అని ఆరా తీశారు టెక్నాలజీ కోర్సులలో ప్రాక్టికల్ థియరీ క్లాసులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. బోధన సిబ్బంది సమాధానం ఇస్తూ వర్క్ షాప్ రూఫ్ లీకేజ్ అవుతుందని పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు ఈ పర్యటనలో డివో శేఖర్ రెడ్డి సూపరింటెండెంట్ శైలజ బోధన సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి, పార్కులకు ప్రాధాన్యత

### కార్పొరేటర్ శ్రవణ్



**అల్వాల్, అక్టోబర్ 7 (నినాదం):** పర్యవరణానికి పార్కుల ప్రాధాన్యత ఎంతగానో ఉపయోగపడుతుందని కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గీతా నగర్లో నూతనంగా పార్క్ అభివృద్ధి కోసం 9.5 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం కోసం నూతన బోర్వెల్ కి భూగర్భ జలాల సర్వే చేయించడం జరిగిందన్నారు. మల్కాజ్గిరి డివిజన్లో మరో నాలుగు నూతన పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం జరిగింది.ఓల్డ్ మల్కాజ్గిరి బొడ్రాయి, హనుమాన్ వ్యాయామశాల, మారుతి నగర్ తదితర ప్రదేశాలలో నూతన పార్కులు, భ్రమరాంబికానగర్, విష్ణుపురి, భగత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో పార్కుల మరమ్మత్తులు చెప్పట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ. సి. పి శ్రీనివాస్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ రాజు, భూగర్భ జలాల నిపుణులు రామారావు, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, శ్రీనివాసరెడ్డి,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ



**అల్వాల్, అక్టోబర్ 7 (నినాదం):** లయన్స్ క్లబ్ ఆఫ్ మేడ్చల్, విక్రంపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాదాచారులకు అల్పాహారం పంపిణీ చేశారు. లోతుకుంట అల్వాల్ గణేష్ టెంపుల్ వద్ద పాదచారులకు అల్పాహారం (ఉప్మా) పంపిణీ చేశారు .ప్రతి పౌర్ణమి రోజు ఈ పంపిణీ కార్యక్రమం మాకు ఎంతో సంతోషం వస్తుందని నిర్వాహకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్స్ బాలసుధన్ అరవింద్ ,నాజ్ ,శ్రీరాములు, యాదవ రెడ్డి, శోభ, భాస్కర్, బాలెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ వర్ధంతి



**వికారాబాద్, అక్టోబర్ 7(నినాదం):** ఉద్యమ ధీరుడు కొమురం భీమ్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కొనియాడారు. మంగళవారం కొమురం భీమ్ 65 వర్ధంతి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, తదితర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి.ఆర్.ఓ. మంగీలాల్, డి.టి.డి.ఓ. కమలాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**వికారాబాద్, అక్టోబర్ 7(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు కష్టాలు మొదలైయ్యాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్దలో ట్రిపుల్ఆర్ భూనిర్వాసితులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను విస్మరించిందని ఆరోపించారు. రైతులు సాగు చేసుకుంటున్న భూములపై ప్రభుత్వం కన్నేసిందని భూమిని గుంజుకుని రైతులను రోడ్డు పడేయాలని చూస్తోందని అన్నారు. రంగారెడ్డి జిల్లా లో ఆస్తైపూరం, పెద్ద మంగళలారం గ్రామాల రైతు భూములపై ప్రభుత్వం కన్నేసిందని పేద రైతుల నుండి భూమి తీసుకోవాలని చూస్తోందని ఆమె అన్నారు. రైతుల భూములు తీసుకుని లేఔట్లు చేసి వాటిలో రైతుకు ప్లాటు ఇస్తామని చెప్పడం ప్రభుత్వం ధమననీతికి నిదర్శనమని అన్నారు. ప్లాటులో పంటలు పండించుకుని రైతులు ఏవిధంగా జీవించాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాంత ప్రజలు కూడ ఆందోళన చెందుతున్నారని ఆమె అన్నారు. ప్రజల భాగోగులు విస్మరించి అధికార మాధంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆమె అన్నారు. బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ట్రిపుల్ఆర్ రోడ్డు నిర్మాణం అలైన్ మెంట్ పై సంబంధిత మంత్రికి, స్థానిక ఎమ్మెల్యే కు, అధికారులకు అవగాహన లేదని అన్నారు. రైతుల భూములు తీసుకుని వాటిని అమ్ముకుని ప్రభుత్వాన్ని నడుపుతున్నదని అన్నారు. రైతులు నమ్ముకున్న భూమిని ప్రభుత్వం అమ్ముకుని పబ్బం గడుపుతోందని ఆయన ఏద్దేవా చేశారు. అభివృద్ధి చేయడం సమచితమని అందుకు భూమి అనివార్యమైతే ప్రభుత్వం తీదుకోవడం రివాజని కోట్లు ఖరీదు చేస్తున్న భూమిని తీసుకుని కంటి తుడుపు చెల్లింపులు చేయడంతో భూమిని నమ్ముకున్న రైతులు అదోగతి పాలవుతారని ప్రస్తుత మార్కెట్ ధర చెల్లించాలని ఆయన కోరారు. ప్రభుత్వం దిగి రాని పక్షంలో రాజకీయాలకు అతీతంగా రైతులు నిరసనలు చేయాలని అందుకు బి ఆర్ ఎస్ మద్ధతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జి నాగేందర్ గౌడ్, బి సి కమిషన్స్ మాజీ సభ్యుడు శుభప్రదపటేల్, నాయకులు భరత్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బందయ్యగౌడ్, విజయ్ కుమార్, శాంతకుమార్, మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం, వెమారెడ్డి, సురేందర్, ముకుంద్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం భవన నిర్మాణానికి కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 7( నినాదం):** అల్వాల్ రెడ్డి సంక్షేమ భవన నిర్మాణానికి అన్ని విధాల కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్ సర్కిల్లోని తోట పెంటా రెడ్డి గార్డెన్లో నిర్వహించిన రెడ్డి జన సంఘం సమ్మేళనంలో మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మచ్చ బొల్లారంలో రెడ్డి కుల సంఘ భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించారు. రెడ్డి సామాజిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలనే సంకల్పంతో సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ, భవిష్యత్ లో మరింత అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రెడ్డి భవనం పేద ప్రజలకు ఎల్లవేళల ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు కుల సంఘం ఐక్యతను ప్రతిబింబించే ఈ సమ్మేళనం, భవిష్యత్‌లో సామాజిక శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో రెడ్డి జన సంఘ సభ్యులు గుమ్మడి ఆనంద్ రెడ్డి, కౌకుంట్ల శ్రీధర్ రెడ్డి,తోట దేస్వంత్ రెడ్డి,తోట రాజేందర్ రెడ్డి,సాదా ఇంద్రసేనారెడ్డి, సామల సత్తిరెడ్డి, అంజి రెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నిమ్మ కృష్ణ రెడ్డి,మేట్టు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకట్ రెడ్డి,తోట నరేందర్ రెడ్డి, వంగా పెంటా రెడ్డి, రాజేందర్ రెడ్డి,ముత్యం రెడ్డి , భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపర బ్రహ్మ దివ్యజ్ఞాని, ఆదికవి వాల్మీకి మహర్షి

### జేఎంసి కమిషనర్ వసంత



**జవహర్‌నగర్, అక్టోబర్ 7 (నినాదం):** మానవ ధర్మాలను చక్కగా విశదీకరించి ముల్లోకాలకు పంచిన అపర బ్రహ్మ దివ్యజ్ఞాని ఆదికవి వాల్మీకి మహర్షి అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. మంగళవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి వందనం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ, జగదానంద కారకుడు, శరణాగత వత్సలుడు, సకల గుణాలు మూర్తీభవించిన ధర్మ తేజం శ్రీరామ దివ్య చరిత్రను శ్రీ రామనామ మాధుర్యాన్ని మన కందించిన కవి కోకిల ఆదికవి వాల్మీకి మహర్షి యే నని, శ్రీరాముని దివ్య చరితాన్ని కావ్య రూపంలో అందించమని ఆదేశించిన బ్రహ్మదేవుని ఆజ్ఞ మేరకు శ్రీరాముని కీర్తి పరిమళాలను ముల్లోకాల్లో గుబాలింప చేసిన వాల్మీకి మహర్షి శ్రీరామాయణ మహా కావ్యాన్ని అందించిన గొప్ప మేధావి అని తెలిపారు. రామాయణంలో మానవ ధర్మాలన్నింటినీ గురించి వాల్మీకి చక్కగా విషాదపరిచాడు శిష్య ధర్మం బ్రహ్మ ధర్మం రాజధారణం పుత్ర ధర్మం గుణ ధర్మం ఇంకా ప్రేమ బంధాలు శరణాగత రూపాలు, యుద్ధనీతి రాజనీతి ప్రజా అభ్యుదయం, సత్య వాక్కు పరిపాలన ఉపాసన రహస్యాలు సంభాషణ చతురత జీవితం విలువ ధర్మాచరణ అనేక రకాల ఉపదేశాలు ముల్లోకాలకు అందించిన గొప్ప ఋషి అనిఒక్కమాటలో చెప్పాలంటే రామాయణ కావ్యం లో మంచి చెడుల గురించి విషాదపరిచి ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు కార్యనిర్వహణ, గ్రామీణ నిర్మాణ యోజన, సార్ధకమైన వ్యూహరచన నిర్మాణం యుద్ధ వ్యూహాలు మొదలైన వాటికి రామాయణ రచన నిధి వంటిదిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, మున్సిపల్ ఆర్వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, అకౌంటెంట్లు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, అక్టోబర్ 7 (నినాదం):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వరద నీటి ప్రవాహం కొరకు శాశ్వత పరిష్కారం దిశగా బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి, స్థానిక కాలనీ వాసులు పరమేష్ రెడ్డి, మధు, రమేష్, ప్రతాప్ రెడ్డి, అశోక్ రెడ్డి, సోమయ్య, సారంగపని మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి





### బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో అన్నా నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి గోపీనాథ్ చేసిన సేవలను ప్రజలు స్మరించుకున్నారు. మరోమారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలను నయవంచన చేసేందుకు ప్రచారం పేరుతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు "బాకీ కార్డు" చూపించి ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయాలన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..."అన్నా నగర్" బస్తీని నిలబెట్టింది గోపన్ననే సునితమ్మ గెలుపుతో జూబ్లీహిల్స్ లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మరో మారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి జపం పటిస్తూ మరో మారు ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని, కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలను ప్రజలు నమ్మవద్దని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి సునితమ్మ గెలిపించుకున్నప్పుడే నియోజకవర్గం లోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ కుమారుడు మాగంటి వాత్సల్యనాథ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ మోహన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్, వసంత రావు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**సిద్దిపేట(నంగునూర్)నినాదం:** మండలంలోని నర్మెట్ట గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎంపిటీసీ, జడ్పీటిసి, సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశ నిద్దశం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలును ప్రజలకు వివరిచాలిని తెలిపారు. . ఎంపీటీసీ గా పోటీ చేసే వారు నుండీ దరఖాస్తులను తీసుకున్నారు. కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చెయ్యాలని కార్యకర్తలను నాయకులుగా చేసే బాధ్యత తనదే అన్నారు.ఈ కార్యక్రమంలో దేవులపల్లి. యాదగిరి, తప్పేట శంకర్ అచ్చిన సత్తయ్య. కొమ్మూరి రాజిరెడ్డి ఎనగందుల యాదగిరి తిప్పని రమేష్. రవీంద్ర చారి సాదుల పవన్ కుమార్ .యండి ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రోత్సవాలు



**సిద్దిపేట (నినాదం):** సిద్దిపేట పట్టణంలోని భారత్‌నగర్‌లో శ్రీ మహా జ్వాలా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాల భాగంగా నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. బోనాల ఊరేగింపు, సంగీత బృందాల ప్రదర్శన, యువత ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నిమజ్జన ఘనంగా నిర్వహించారు. పదేళ్లుగా యూత్ అసోసియేషన్ చేస్తున్న సేవలను నిర్వాహకులు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులు

### చట్టంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన ఉండాలి

### మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్7 (నినాదం):** సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలలో భాగంగా ఈ నెల 5 నుండి 12వ తేది వరకు సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో అన్ని కార్యాలయాలలో మున్సిపల్ కమీషనర్ కార్యాలయాలలో అవగహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియజేయడమే కాకుండా, ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

## నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యం

### కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మంగళవారం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన వంటి వాటిపై ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించారాని తెలిపారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే రాష్ట్రా ముఖ్యమంత్రి దృఢ సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ మండే మార్కెట్ రోడ్ లో నంద్యాల మోహన్ ఆధ్వర్యంలో దసరా పండగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు, డ్రెస్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలగా మోహన్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య కార్మికులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుంది అని అన్నారు.ఈ ప్రోత్సాహానికి పారిశుధ్య కార్మికులు మోహన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడప శేషు, కొయ్య శ్రీనివాస్, బోనాల రాజారావు, సురేష్ గుప్తా, వెంకటేష్, జిహెచ్ఎంసి ఎస్ ఎఫ్ ఐ ప్రవీణ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, అక్టోబర్ 7 (నినాదం):** చర్లపల్లి డివిజన్‌లోని బి ఎన్ రెడ్డి కాలనీలో జరుగుతున్న రహదారి పనులను అధికారులు మరియు బి ఎన్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు దామోదర చారితో పరిశీలించిన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. విఆర్ కాలనీలోని శ్రీరామ్ నగర్ కాలనీ నీలో యుజిడి పనులను ప్రారంభించి అధికారులతో మరియు కాలనీ వాసులతో స్వయంగా పరిశీలించిన కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే



**వేములవాడ, అక్టోబర్ 07(నినాదం) :** ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవానిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధన లతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమర గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. "కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు అనడానికి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ రమేష్, ఏ.ఓ పద్మ,జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొప్ప ఆధ్యాత్మిక వేత్త దత్తయ్యగారు

**మాజీ ఎంపీ కెప్టెన్ వీ.లక్ష్మీకాంతరావు**

**దత్తయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కెప్టెన్**



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం) :** హుజురాబాద్ పట్టణంలో ఇటీవల శివైక్యం చెందిన ప్రముఖ వేద పండితులు, పురోహితులు బ్రహ్మశ్రీ అవధానుల దత్తాత్రేయ శర్మ గారు (దత్తయ్య గారు) గొప్ప ఆధ్యాతికవేత్త అని, అయన ఈ ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మికతను, దైవత్వాన్ని, భక్తి భావాన్ని, సేవాతత్పరతను పెంచారని మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు అన్నారు. దత్తయ్యగారి కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావుతో పాటు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు, వావిలాల ఖాదీ బోర్డు డైరెక్టర్ కటంగూరి రాంచంద్రారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల శ్రీరామ్ రెడ్డి పరామర్శించారు. దత్తయ్య గారి కుమారునితో పాటు కుమార్తెలు, కుటుంబసభ్యులు, బంధువులను పరామర్శించారు. ఈ సందర్భంగా కెప్టెన్ మాట్లాడుతూ.. దత్తయ్య గారితో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. అయన రానిదే తాము ఏ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేవారం కాదన్నారు. తమ ఇంట్లో కార్యక్రమాలతో పాటు సింగాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అయన ఆధ్వర్యంలోనే బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారమని గుర్తు చేసుకున్నారు. దత్తయ్యగారు అంటే హుజురాబాద్ ప్రాంత ప్రజలకు ఎంతో అభిమానం, గౌరవం, సెంటిమెంట్ అని అన్నారు. అయన వేదస్వరం గొప్పదని, అయన వేదపఠనం గొప్ప అనుభూతిని కలిగించేదని అన్నారు. దత్తయ్యగారు ఇక లేరన్న వార్త నమ్మలేకుండా ఉందన్నారు. ఆయన హుజురాబాద్ ప్రజల, వ్యాపారుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అయన ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉంటాయని, అయన వేదపఠనం ఇప్పటికి వింటున్న ఆలాపన కలుగుతోందని అన్నారు.

# నారీ శక్తి బ్లూ కోర్ట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం) :** వీణవంక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జిల్లా సిపి ఆదేశాల మేరకు నారీ శక్తిలో భాగంగా మహిళా బ్లూ కోర్టు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలి పారు. గ్రామీణ ప్రాం తాలలోని మహిళలు ఎక్కువగా 100కు ఫోన్ చేసి వారి సమస్యలను చెప్పుకోవడం జరుగుతుందని వారి సమస్యలను వారి ఉన్నచోటకు వెళ్లి నేరుగా పరిష్కరించేందుకై కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నారీ శక్తి లో భాగంగా మహిళా బ్లూ కోర్టు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన సమస్యలు ఏవి ఉన్నా ఆ మహిళా బ్లూ కోర్స్ సిబ్బందితో తెలియజేసినట్లయితే వారు వాటికి సత్వరమే పరిష్కార మార్గాలను చూపిస్తారని వీణవంక పోలీస్ స్టేషన్లో అమలు చేస్తున్న మహిళా బ్లూ కోర్టు సిబ్బంది సేవలను గ్రామీణ ప్రాంతాలలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆవుల తిరుపతి తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న కలెక్టర్ హరిత





**వేములవాడ, అక్టోబర్7 (నినాదం) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం.హరిత మంగళవారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ హరితకు ఆలయ ఈవో రమాదేవి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతం పలుకగా కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈవో రమాదేవి స్వామి వారి ప్రసాదం అందజేశారు.

# ఘనంగా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ జన్మదిన వేడుకలు

**యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా పడాల రాహుల్ జన్మదిన వేడుకలు**




**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం):** కరీంనగర్ పట్టణంలోని గీతాభవన్ చౌరస్తా వద్ద ఈ రోజు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఉదయం బాణసంచి పేల్చి కేక్ కటింగ్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆకుల ఉదయ్ మాట్లాడుతూ, పడాల రాహుల్ నాయకత్వం పార్టీకి బలాన్ని చేకూర్చుతోందని, ఆయన ప్రజాసేవా దృక్పథం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, యువతను రాజకీయ చైతన్య దిశగా నడిపించడంలో రాహుల్ పాత్ర విశేషమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సామాజిక బాధ్యతలో భాగంగా రేకుర్తి అంధుల ఆశ్రమ పాఠశాలలో పిల్లలకి పండ్లు, అల్పాహారం పంచి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గజన్ నాయక్, పట్టణ అధ్య క్షులు ఉప్పరి విశాల్ , కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్ , నియోజకవర్గ ఉపా ధ్యక్షులు జెర్రిపోతుల వాసు , ఉయ్యాల వంశీ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుస సందీప్ , నాయకులు జాప శ్రవణ్ రెడ్డి , అర్జున్ , సుఫియాన్ , విక్రమ్ , ముస్సదిక్, నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ కాంగ్రెస్ అభ్యర్థిగా కోరే నవ్య రాజ్ కుమార్

**నవ్య రాకతో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**నేడో రేపో అధికారికంగా ప్రకటించనున్న ఇంచార్జ్**

**ప్రజలు ఆశీర్వదిస్తే సేవ చేస్తా**

**నవ్య రాజ్ కుమార్ దంపతులు**





**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం) :** జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా మండలంలోని రంగమ్మ పల్లె గ్రామానికి చెందిన కోరే నవ్య రాజ్ కుమార్ లను అధిష్టానం బరిలో నిలిపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటి వరకు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా గౌడ సామాజిక వర్గానికి చెందిన పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ల పేరు ప్రధానంగా సోషల్ మీడియాలో వినబడుతూ వచ్చింది. మంగళవారం ఎవరు ఊహించని విధంగా నవ్య రాజకుమార్ ల పేరు దాదాపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గం ఇంచార్జ్ ఖరారు చేసినట్లు సమాచారం.

**నవ్య రాజ్ కుమార్ల నేపథ్యం..**

జమ్మికుంట మండలంలోని రంగమ్మ పల్లె గ్రామానికి చెందిన నవ్య రాజ్ కుమార్ గతంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిల్లో పదవులు పొంది ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన హనుమకొండలోని వేయి స్తంభాల గుడి చైర్మన్ గా పనిచేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్న నవ్య రాజ్ కుమార్ దంపతులు రంగమ్మపల్లి గ్రామంలో ప్రతి పండుగకు వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. మొన్న జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో సైతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదటినుండి కాంగ్రెస్ వాదిగా గుర్తింపు పొందిన నవ్య రాజ్ కుమార్ దంపతులు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారు. జమ్మికుంట జడ్పిటిసి స్థానం బీసీ మహిళకు కేటాయించడంతో ఆ స్థానం నుండి బరిలో ఉండడానికి సిద్ధంగా ఉన్నారు.

**రాజకీయ నేపథ్యం ఉన్నత విద్య నవ్యకు కలిసొచ్చే అవకాశం...**

ఒకవైపు రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి నవ్వే రావడం వారికి స్థానిక జడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలుస్తుంది. అంతేకాకుండా బీఎస్సీ ఎల్ఎల్బి చదివి ఉండడం తో పాటు రాజకీయ నేపద్యం ఉండడం వారికి అన్ని రకాలుగా జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశాలు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలుస్తుంది.

**ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు..**

జమ్మికుంట జడ్పిటిసి అభ్యర్థిగా మాకు అవకాశం ఇవ్వాలని నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాపును కలిసి విజ్ఞప్తి చేసినట్లు నవ్య రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్ అనుకూలించి అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా జమ్మికుంట జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉంటామని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటామని తెలిపారు.

# దళితలు అంటే అందరికీ చులకనే..

**దళితులు ఏ స్థాయిలో ఉన్న వివక్ష తప్పడం లేదు**

**దళితులపై జరుగుతున్న వివక్షను తీవ్రంగా ఖండించిన**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం):** దళితులు సమాజంలో ఏ స్థాయికి ఎదిగినా కూడా వారికి తక్కువగానే చూస్తున్నారు. ప్రపంచ మేధావి, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాలం నుంచి ఇప్పటిదాకా దళితులపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సమాజంలో కులవివక్ష అంతరించడానికి ఆర్థిక, సామాజిక సమానత్వం అవసరం ఉందన్నారు. దళితులు ప్రభుత్వాలు, ఉద్యోగవర్గాలు, ఉన్నతాధికారులు, జాతీయ స్థాయిలో పనిచేస్తున్న అనేక మంది మేధావులపై కూడా వివక్ష కనిపించడం బాధాకరం. బహుజన వాదం పేరుతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ హక్కుల కోసం ఏకతాటిపైకి పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామ కృష్ణ గవాయ్‌పై జరిగిన దాడి, రాష్ట్ర దళిత మంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇవి జాతికి జరిగినటువంటి అవమానాలుగా భావిస్తు న్నట్లు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు, దాడులపై వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, వాటిని ఏ సభ్యసమాజం కూడా సమర్థించలేదని మాజీ మంత్రి కొప్పుల ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై కొనసాగుతున్న అసమానతలు తక్షణమే ఆగి, సమానత్వ భావన పెంపొందే సమాజం ఏర్పడాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు




**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం):** ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారత దేశమని, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అన్నారు. మంగళవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ వాల్మీకి గొప్ప రచయిత అని, అతను ఒకప్పుడు దొంగ నుండి, రచయితగా మారిన గొప్ప వాడని, అయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే.ఏ.వో రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్ , సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, వార్డు ఆఫీసర్లు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**వెల్గటూర్,అక్టోబర్7 (నినాదం):** అప్పటి వరకు ఉత్సాహంగా దసరా వేడుకల్లో పాల్గొన్న ఓ యువకుడికి అదే రోజు రాత్రి రాష్ట్ర రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. దసరా పండుగ రోజున వెల్గటూర్ మండల కేంద్రంలోని దుబ్బల వాడ వద్ద సన్నిహి తులతో దసరా వేడుకలను జరుపు కుంటున్న భోగ మల్లేష్(45) అనే వ్యక్తి తిరిగి ఇంటికి వెళ్ళే క్రమంలో రోడ్డు దాటుతుండగా రాయపట్నం నుండి కరీంనగర్ వైపు వేగంగా వస్తున్న ద్వి చక్ర వాహనం బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మల్లేష్ ను హుటాహుటిన మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు న్నాడు. మంగళవారం ఆరోగ్యం క్షీణించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుడు దుబాయ్ దేశం వెళ్ళి జీవనం కొనసాగిస్తాడు. గత నెల క్రితమే దుబాయ్ వెళ్లాల్సి ఉండగా అనారోగ్య కారణాలు,పండగ సందర్భంగా ప్రయాణం వాయిదా వేసుకున్నాడు. మృతుడు ధర్మూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ తమ సమీప బంధువులు వెల్గటూర్ లో ఉండడంతో గత కొన్ని ఏళ్లుగా వెల్గటూర్ లోనే కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు. మృతుడికి కుమార్తె,కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద అకాల మృతితో వారి కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కలిచివేసాయి.

# కిరాణా షాపులో చోరీ..

## నగదు అపహరణ



**వెల్గటూర్,అక్టోబర్7 (నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో చోరీ జరిగి,నగదు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద గల బాలాజీ కిరాణా దుకాణం యజమాని రేణిగుంట ప్రసాద్ రోజూ వారిగా సోమవారం రాత్రి 8 గంటల సమయంలో తన షాపు మూసివేశాడు. తిరిగి ఉదయం షాపు తెరిచే సమయంలో డోర్ల తాళాలు పగలగొట్టి ఉండగా,దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తే.. అర్ధరాత్రి 2 గంటల సమయంలో దుండగులు వెనక డోర్లు పగలగొట్టి షాపు లోపలికి ప్రవేశించి క్యాష్ కౌంటర్ లోని సుమారు పదిహేను వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. దొంగతనం చేస్తున దృశ్యాలు మొత్తం సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని,బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

# డా.రజనీ ప్రియదర్శినికి టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్




**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం):** తెలంగాణా లో ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాని ఎంతో ప్రతిష్టాత్మకమైన టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్ 2025 ను,డా.బంగారి రజనీ ప్రియదర్శిని అందుకున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఈ అవార్డ్స్ రాష్ట్ర స్థాయిలో వైద్య రంగంలో అత్యున్నత సేవలను అందించిన ప్రముఖ వైద్యులకు ప్రధానం చేస్తారు. కేవలం వైద్యమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతను నిర్వర్తించే వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా కరీంనగర్ కి చెందిన రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్, ప్రముఖ వైద్య సంస్థ అయిన రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన సీనియర్ వైద్యులు డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఈ అవార్డ్ ను నిన్న తాజ్ డక్కన్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా.నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అందుకు న్నారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ, యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సంతానలేమి అని దానిని అధిగమించాలంటే ఆరోగ్య కరమైన జీవన విధానం, సరైన వ్యాయామం అవసరమని అన్నారు. ప్రతి సంవత్సరం తన అత్తగారైన కీ.శే.బంగారి లక్ష్మీ స్మారకర్థం పదిమంది దంపతులకు ఉచితంగా ఇన్ఫర్టిలిటీ వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు ఈ అవార్డ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డ్ తో తన బాధ్యత ఇంకా పెరిగింది అని అన్నారు. తనను ప్రతిక్షణం ప్రోత్సహిస్తూ ఈ అవార్డ్ రావడం సహకరించిన తన భర్త ప్రొఫెసర్ డా.బంగారి స్వామి, కుటుంబ ప్రోత్సాహం, తన తల్లితండ్రుల దీవెనలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామి ప్రత్యేక అభినందలు తెలిపారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం సమీపంలో గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పంజాల సాగర్ గౌడ్ (43)అనే యువకుడు కాజీపేట నుండి రామగుండం వైపు వెళ్తున్న గూడ్స్ రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు సాగర్ తనకు ఉన్న రెండు హార్వెస్టర్లతో పొలం కట్ చేసేందుకు ధర్మారం, సైదాబాద్ ప్రాంతాలలోని పొలాలను పరిశీలించి తిరిగి రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి




**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం):** ఇతిహాసాలలో రామాయణానికి చాలా విశిష్టత ఉన్నదని, రామాయణం ద్వారా సీతారాముల యొక్క వైభవాన్ని తెలుసుకుంటామని ఈ వైభవాన్ని చాలా చక్కగా వర్ణించిన టువంటి మహనీయులు మహర్షి వాల్మీకి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వాల్మీకి మహర్షి కి, చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి ప్రపంచానికి ఎంతో జ్ఞానాన్ని అందజేశారని బ్రహ్మ అవతారంలో ఉన్నటువంటి మహర్షి వాల్మీకి బోధనలను చాలా శ్రేయస్కరమైనవని మానవాళికి గొప్పగా నిర్దేశిస్తుందని గుర్తు చేశారు ,మహర్షి వాల్మీకి బ్రహ్మ అవతారంలో ఉన్న వారిగా గుర్తించబడతాడని ప్రముఖమైన కావ్యమైన రామాయణాన్ని రచించి ధర్మం యొక్క విధివిధానాలను ధర్మం పాటించే బాధ్యతలను చక్కగా రూపొందించడమే కాకుండా శ్రీరాముని యొక్క చరిత్రను చక్కగా వర్ణించడంలో వాల్మీకికి సాటి ఎవరూ లేరని కొనియాడారు. లవకుశలకు మహర్షి వాల్మీకి నిర్దేశించినటువంటి పద్ధతులను బోధించి తండ్రికి తగ్గట్టుగా తనయునిగా తీర్చిదిద్దారు. వారి జయంతిని పురస్కరించుకొని ప్రాంగణంలో వారి యొక్క విశిష్టతను తెలియ పరచడమే కాకుండా రామాయణంలోని పలు పద్యాలను చక్కగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో సేవలందించిన ప్రజానాయకుడు 'యాదగిరి'

**ప్రజాసేవే ప్రాణం సునీల్ రావు జీవన ప్రయాణం**

**మేయర్‌గా నగర రూపురేఖలు మార్చిన నాయకుడు**

**కరీంనగర్ మాజీ మేయర్ వై.సునీల్ రావు**





**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం) :** ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన, నిబద్ధతతో సేవలందించిన ప్రజానాయకుడు యాదగిరి సునీల్ రావు. నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం అనే ద్వంద లక్ష్యాలతో తన రాజకీయ జీవితాన్ని సాగించిన ఈ నాయకుడు, మేయర్ ఉన్న సమయంలో కరీంనగర్ నగరానికి కొత్త రూపు తీసుకువచ్చారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన దృష్టి నగర అభివృద్ధిపైనే నిలిచింది. రోడ్ల విస్తరణ, డ్రెయినేజ్ వ్యవస్థ బలోపేతం, పారిశుధ్య సదుపాయాల మెరుగుదల, మంచినీటి సరఫరా వంటి పలు మౌలిక వసతుల పనులను వేగవంతం చేశారు. పాదచారుల మార్గాలు, స్ట్రీట్ లైటింగ్, చెత్త సేకరణ వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా నగరానికి శుభ్రత, సౌందర్యం తెచ్చారు. హరిత కరీంనగర్ కార్యక్రమాన్ని ముందుండి నడిపి నగరాన్ని పచ్చగా మార్చే పునాదులు వేశారు. ప్రజలకు చేరువైన నాయకత్వం. సునీల్ రావు రాజకీయాలు అంటే అధికారమో, పదవో కాదు ప్రజల విశ్వాసం. సమస్యల కోసం వచ్చిన ప్రతి ఒక్కరినీ ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం అధికారులను సంప్రదించడం ఆయన అలవాటు. ఇటీవల భగత్ నగర్. రామగుండం బైపాస్ రోడ్ ప్రాంతాల్లో మంచినీటి సమస్యను స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకోవడం ఆయన ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనం. మేయర్ గా ఉన్న కాలంలో నగరానికి వచ్చిన నిధులను పారదర్శకంగా వినియోగించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ అమలులో ఆయన కీలక పాత్ర పోషించారు. రోడ్ల పక్కన ఫుట్పాత్లు, సౌర దీపాలు, డిజిటల్ సిగ్నల్స్, డ్రెయినేజ్ లైన్ల విస్తరణ వంటి పలు ప్రాజెక్టులు ఆయన కాలంలోనే వేగం పుంజుకు న్నాయి. పదవి ముగిసినా ఆయన వెనుదిరగలేదు. చిన్న సమస్యల నుండి పెద్ద సమస్యల వరకు పట్టించుకునే ఆయన ధోరణి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ, బీజేపీ తరఫున ప్రజా సేవ కొనసాగిస్తున్నారు. అభివృద్ధి. పారదర్శకత, ప్రజాసేవ అనే మూడు మూల సూత్రాల ఆధారంగా తన రాజకీయ జీవితం సాగిస్తున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజలతో మమేకమైన తీరుతో, అభివృద్ధి పట్ల అంకితభావంతో యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరంలో విశేష గుర్తింపు పొందారు. పదవి లేకున్నా ప్రజల మధ్య కొనసాగుతున్న ఆయన సేవా దృక్పథం. నగర ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతోంది. ప్రజాసేవే ప్రాణం సునీల్ రావు జీవన ప్రయణం అంటున్న నగరపాలక ప్రజలు.

## ఆదివాసీల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం కొమురంభీం

**తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆదివాసీల ఆత్మ గౌరవానికి నిలువెత్తు రూపం. గిరిజనుల ఆరాధ్య దైవం కొమురంభీం అని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆఫీసులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో కొమురం భీం వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డల హక్కుల కోసం కొమురంభీం పోరాటం చేసి ప్రాణాలు అర్పించారని అన్నారు. జల్ జంగల్ జమీన్ నినాదం ఆదివాసీల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని, అది నిజాం పాలకులకు సింహస్వప్నమన్నారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతనవాది కోర్టు హాలులో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన, దుర్మార్గమైన చర్య అన్నారు. స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదని, మన భారత రాజ్యాంగంపైన దాడి కూడా అన్నారు. మనుస్మృతిని తమ రాజ్యాంగంగా కొనసాగిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్, వాటి అనుబంధ సంస్థలకు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం, అమలు చేయడం సుతరాం ఇష్టం లేదనే విషయం ఈ చర్యతో మరోసారి రుజువు అయిందన్నారు. గతంలో నూతన పార్లమెంట్ భవనం ప్రారంభ ఉత్సవంలో భారత ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్మును పక్కకు పెట్టడానికి ఆమె ఒక భర్త లేని స్త్రీ అని, ఆదివాసి మహిళ అని, సనాతన మనుధర్మం ప్రకారం ఆ శుభకార్యానికి ఆమెకు అనుమతి లేదని భారతదేశానికి కాదు, ప్రపంచానికి చాటి చెప్పిన విషయం అందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు కుడుమేత సర్వేశ, ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, యువజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు, పాల్గొన్నారు.

## ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా ఏర్పాట్లు

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూంలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూంలు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూంల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉండేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**ఓట్ల కోసమే మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఉచితాలకు మోసపోయి గోసపడుతున్న ప్రజలు**

**స్థానిక సమరంలో బీఆర్ఎస్ దే విజయం**

**మాజీ మంత్రి రెడ్యానాయక్**





**దోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 07 (నినాదం న్యూస్):** స్థానిక ఎన్నికల సమరంలో బీఆర్ఎస్ దే విజయమని మాజీమంత్రి రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని,ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు. రైతులకు కనీసం ఒక బస్తా యూరియా కూడా ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉచిత హామీలకు మోసపోయి గోసపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కావున రైతులెవరు ఇబ్బంది పడకుండా చూసుకుంటామన్నారు. స్థానిక ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి విశేష ఆదరణ లభించిందన్నారు. ఏడు మండలాల్లోని ఎంపీపీ,జెడ్పీటీసీ స్థానాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కైవసం చేసుకుంటుందనే ధీమా నాకు ఉందన్నారు.గ్రామాలలో ఎవరికి టికెట్టు దక్కిన అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల ను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోతున్నారే తప్ప డోర్నకల్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి, అమ్మతాలాల,జరుపుల బాలు నాయక్, గుగులోత్ రాంబాబు నాయక్,తేజావత్ రవీందర్, గుగులోత్ వెంకన్నా,తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రఘు,సుదర్శన్ రెడ్డి,గండి మహేష్, శాస్త్రి, కొమ్ము నరేష్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల ప్రచార ఖర్చులు పక్కాగా నమోదు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీ టీసీ, జడ్పిటిసి, సర్పంచ్ స్థానాల్లో పోటీ చేయు అభ్యర్థులు చేయు ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యా లయ మినీ సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించు అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి జడ్పిటిసి, గ్రామ పంచాయతీలు, ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించడానికి ప్రచారానికి సంబంధించిన రేట్ చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం, ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు, ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థులు ఖర్చులో జమ చేయబడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతిని ధులు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తదితరులు పాల్గొ న్నారు.



## మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథం రామాయణం

**ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి ప్రేరణ అని, ఆయన ఆచరించిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను మనమందరం జీవితంలో అనుసరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**మహబూబాబాద్ అక్టోబర్.07(నినాదం):** మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అమలు అవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, ఏటిసి ప్రిన్సిపల్ ఎన్. బాబు ఏటిసి ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూములను తీసుకోవద్దు మమ్మల్ని వీధిపాలు చేయొద్దు

**ప్రభుత్వానికి మొరపెట్టుకున్న వర్కాల రైతులు**



**చింతపల్లి,అక్టోబర్ 7( నినాదం):** ఆర్ అండ్ ఆర్ పథకం కింద తమ భూములను తీసుకోని, తమను వీధిపాలు చేయవద్దని వర్కాల రైతులు మంగళవారం తమ పొలాలలో ఆందోళన చేపట్టారు.డిండి ఎత్తిపోతల పథకం కింద భూములు, ఇండ్లు, కోల్పోయిన నిరాశ్రయులకు ఆర్ అండ్ ఆర్ పథకం కింద మండలంలోని వర్కాల గ్రామంలో ఉన్న 173 సర్వే నెంబర్ లోని పేద రైతులకు చెందిన 45 ఎకరాలను తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సర్వే కూడా జరిపినట్లు తెలుస్తోంది. అయితే 173 సర్వే నెంబర్ లో ఉన్న 45 ఎకరాలలో ఎస్సీ, బీసీ, లకు చెందిన రైతులు కేవలం రెండు ఎకరాల లోపు మాత్రమే భూమి కలిగి ఉన్నారు. కొంతమందికి కేవలం గుంట లలో మాత్రమే భూమి ఉంది. పూర్తిగా భూమిని నమ్ముకుని పత్తి,వరి పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమ భూములను స్వాధీన పరుచుకుంటుందని తెలిసి రైతులు లబోదిబో మంటున్నారు. తామంతా భూమిని నమ్ముకునే జీవిస్తు న్నట్లు రైతులు తెలిపారు. తమ భూములను లాక్కొని తమను వీధిపాలు చేయరాదంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తమకు ఎకరానికి 50 లక్షల రూపాయలు ఇచ్చినా గాని, తమ భూముల ను వదులుకునే ప్రసక్తే లేదని రైతులు స్పష్టం చేశారు. ఏది ఏమైనా భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేనియెడల తమ భూములను లాక్కోవద్దని రైతులు కోరారు. మాజీ సర్పం చ్ వింజమూరు రవి మాట్లాడుతూ కేవలం భూమిని నమ్ముకుని జీవిస్తున్న పేద రైతులకు అన్యాయం చేయరాదని ప్రభుత్వాన్ని కోరారు. పత్తి, వరి పంటలు సాగుచేస్తూ జీవిస్తున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. పేద రైతులకు భూమికి బదులుగా భూమిని, లేదా ఎకరానికి కోటి రూపాయలను నష్టపరిహారంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెబ్బేరు సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలి

**30 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలి**

**వనపర్తి గడ్డపై జడ్పీ చైర్మన్ పీఠం మాదే**

**బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం)** పెబ్బేరు పట్టణం గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తరువాత చాలా సమస్యలతో సతమతమవుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెబ్బేరు సంత ద్వారా వారానికి రూ. 6.36 లక్షల మేర వచ్చే ఆదాయం ద్వారా పట్టణంలో అభి వృద్ధి పనులు చేపట్టేవారని, సంత స్థలం వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. నాలుగు నెలల క్రితం పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 30 పడకల ఆసుపత్రి కోసం ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు కాని సదరు కాంట్రాక్టరు ఇప్పటిదాకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా తీరని కలగా ఉన్న 30 పడకల ఆసు పత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం మోక్షం కల్పించినా నిర్మాణానికి నోచుకోవడం లేదని, కనుక ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి పెబ్బేరు సమీప మండలాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేలా చూడాలని కోరారు. పెబ్బేరు పట్టణంలో రెండేళ్ల కిందట ప్రారంభించిన వనపర్తి రోడ్డు విస్తరణ పనులు నేటికీ పూర్తికాకపోవడం శోచనీయమని, అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా నిధులు పుష్కలంగా ఉన్నా కొందరు పలుకుబడి ఉన్న ఇళ్ల యజమానులు తమ ఇళ్లను తొలగించుకోకపోవడంతో వారితో అధికారులు గట్టిగా మాట్లాడలేక రోడ్డు విస్తరణ పనులను నిలిపివేశారని చెప్పారు. ఒక సైడు మాత్రమే వేసి మరో వైపు వేయలేక పోతున్నారన్నారని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి పనులను ప్రారంభించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇచ్చిందని, అది కోర్టులో కేసు నడుస్తోందని, కోర్టు తీర్పు ఏదైనా సరే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మాత్రం తొలగిస్తే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈసారి వనపర్తి గడ్డపై జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, యశ్వంత్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏకతా స్ఫూర్తితో వాల్మీకి జయంతి వేడుకలు



**నల్లబెల్లి, అక్టోబర్ 7 (నినాదం):** నల్లబెల్లి బీసీ కాలనీలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దీపప్రజ్వలన కార్యక్రమంతో వేడుకలను ప్రారంభించారు.సంఘ అధ్యక్షులు పత్తి రవి, ఉపాధ్యక్షులు ముష్కే భరత్, కార్యదర్శి కందుగుల సందీప్ మాట్లాడుతూ. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ సాహిత్యంలో అత్యున్నత స్థానం సంపాదించిందని, చూపిన నీతి మార్గం నేటి తరాలకు దిశానిర్దేశం చేస్తున్నదని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సత్యం, ధర్మం వంటి విలువలు స్థిరపడేందుకు ప్రతి ఒక్కరూ మహర్షి వాల్మీకి చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ప్రధానంగా హాజరైన వారు. పత్తి కిషన్, పత్తి రంజిత్, పత్తి సమ్మయ్య, కందువుల సతీష్, ముష్కే మనీష్, చప్పుళ్ల రామచందర్, చప్పుళ్ల రాజేష్, కందువుల విజయ్, ముష్కే సాయికుమార్, పత్తి కరుణాకర్, పత్తి రాజయ్య, పత్తి నాగరాజు, కందుగుల సదయ్య, దేశెట్టి రాజనర్సయ్య, క్యాతం శ్రీనివాస్, నాగవెల్లి శ్రీనివాస్, మేడిపల్లి రాజు గౌడ్, నాగెల్లి ప్రకాష్, వైనాల మధు, తాడెం చంద్రమోహన్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని పూలే విగ్రహం వద్ద నిరసన



**మిర్యాలగూడ అక్టోబర్ 7( నినాదం):** బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని, అలాగే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు,రెడ్డి జాగృతి నాయకులు కోర్టుకు పోయి రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నాలు చేయడాన్ని నిర సిస్తూ మంగళవారం స్థానిక మిర్యాలగూడ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ హైకోర్టులో,సుప్రీంకోర్టులో న్యాయమైన బీసీ రిజర్వేషన్ల వాటాను అడ్డుకోవాలని రిజర్వేషన్లు వ్యతిరేకులు చూడడం చాలా సిగ్గుమాలిన విషయం అన్నారు.60 శాతం ఉన్నటువంటి బీసీలు స్థానిక ఎన్నికలలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు కావడం ఇష్టం లేక పిడికెడు శాతం ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గానికి చెందినటువంటి మాధవరెడ్డి, గోపాల్ రెడ్డిలు బీసీల నోటికాడి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని, అంతేకాకుండా అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా అలాగే ఉండడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, దోనేటి శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అధికారులదే కీలక పాత్ర

**అదనపు కలెక్టర్ యాదయ్య**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం):** ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంలో పి.ఒ లు, ఎ.పి.ఒ లదే కీలక పాత్ర ఉంటుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్, సహాయ పోలింగ్ సిబ్బందికి సోమవారం నుండి అన్ని మండలాల్లో పోలింగ్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు మాస్టర్ ట్రైనర్ చెప్పే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని సిద్ధం కావాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ప్రతిదీ ఎన్నికల నిబంధన ప్రకారమే నడుచుకోవాలని, స్వంత నిర్ణయాలు అమలు చేయడానికి వీలు లేదన్నారు. అందువల్ల నిబంధనలు చదువుకొని అర్థం చేసుకోవాలని, అణువంత అనుమానం ఉన్న మాస్టర్ ట్రైనర్ లకు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు నిబంధనలు అర్థం చేసుకొని పాటించడమే కాకుండా బ్యాలెట్ బాక్స్ తెరవడం, మూయడం పాటించాల్సిన అంశాలను ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ లు శ్రీనివాస్, పి.ఒ లు, ఎ.పి.ఒ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం)** దేశానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణం ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారన్నారు. ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని చెప్పారు. మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలన్నారు. కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, వాల్మీకి సంఘం నాయకులు, ఇతర ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య

**నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 7(నినాదం):** ఇంటర్ విద్యార్థిని హత్య జరిగిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికు లు పోలీసులు తెలిపిన సమాచా రం మేరకు వివరాలు ఇలా ఉన్నా యి.నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ ప రిధిలోని అన్నారెడ్డిగూడెం గ్రామాని కి చెందిన విద్యార్థిని (17) జిల్లా కేం ద్రంలోని ఓ కాలేజీ లో ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం చదువుతోంది. నల్లగొండ మండలం గు ట్టకింది అన్నారం గ్రామానికి చెందిన గడ్డం కృష్ణ అనే యువకుడితో కొంతకాలంగా ప్రేమ వ్యవహారం కొన సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్ర మంలో మంగళవారం డైట్ కళా శాల సమీపంలోని ప్రియుడి మిత్రుడు ఆటోడ్రైవర్ గదిలోకి ఇద్దరు వెళ్లా ర ని, అనంతరం ఇరువురి మధ్య గొ డవ జరగడంతో అమ్మాయిని కృష్ణ చంపేశాడని స్థానికులు పేర్కొంటు న్నారు.ఆమెపై లైంగిక దాడి జరిగిందని, అ నంతరం హత్య చేశాడని ఆరోపి స్తున్నారు. విషయం తెలుసుకున్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ ఎస్సై సైదులు, పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరిస్తు న్నారు. నిందితుడు గడ్డం కృష్ణను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అయ్యప్ప సన్నిధిలో అన్నదానం ప్రారంభం



**కోదాడ, అక్టోబర్ 7(నినాదం):** శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీహరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అయ్యప్ప మాలదారులకు 58 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఈనెల 7 వ తారీఖు నుండి డిసెంబర్ 13వ తారీకు వరకు ఈ అన్నదాన కార్యక్రమం జరగనున్నదని, అన్నదాన కార్యక్రమానికి దాతల సహ కారం తప్పనిసరి అని కోరారు. మొదటి రోజు బుధవారం అన్నదాన కార్యక్రమంలో దాతలుగా కునబోయిన రాజమహేందర్ కోమరగిరి వెంకట రమణ కుటుంబ సభ్యులు వ్యవహరించినట్లుగా 120 మంది అయ్యప్పలు పాల్గొనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలుగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, గురుస్వామి కక్కిరేణి రామారావు ,కక్కిరేణి ప్రభాకర్, మహా లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 16 వరకు పోషణ మాసం

**మిర్యాలగూడ అక్టోబర్ 6 (నినాదం) :** మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలో “సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16” వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో భాగంగా రేఖల మమత మేడం ఆదేశానుసారం Nsp క్యాంపు సెక్టార్ పరిధిలోని బాపూజీనగర్ 1 అంగన్వాడీ కేంద్రంలో షెడ్యూల్‌లో భాగంగా .స్థానికంగా లభించే ధాన్యాలు, చిరుధాన్యాలు,పప్పులు, కూర గాయలు, ఆకుకూరలు, పండ్లతో అనుబంధ ఆహార ప్రదర్శన చేయడం ప్రాంతీయంగా పండే కూరగాయలు, పెరటితోటలు పెంచడానికి అవగాహన కల్పించడం మూడవ త్రైమాసికం లో వున్న గర్భిణీ మహిళల కోసం గృహసందర్శన చేయడం కార్యక్రమాలు నిర్వంచడం జరిగింది.గర్భిణీలకు,బాలింతలకు, 6-3 పిల్లల తల్లులకు




చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, స్థానికముగా దొరికే ఆకుకూరలు , కూరగాయలు తినుటవలన మంచి ఆరోగ్యం చేకూరుతుంది. ప్రతిరోజు ఆకుకూరలు ఆహారం లో ఉపయోగించుట వలన జీర్ణశక్తి పెరుగుతుంది, రక్తం పెరుగుతుంది రక్త హీనత తగ్గుతుంది. ప్రతిమహిళా ప్రతి ఇంట్లో పెరటితోటలు పెంచుటవలన డబ్బు ఆదా అవుతుంది మరియు ఆరోగ్యము మంచిగా ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు పెరటితోటలు వున్న కొంచెం స్థలం లో అయినా తప్పనిసరిగా పెంచుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎమ్. లీలాకుమారి అంగన్వాడి టీచర్స్ రాణి లక్ష్మి.విజయలక్ష్మి, ఆయా. రోషమ్మ లబ్దిదారుల అత్తలు. మామలు తల్లులు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నామినేషన్ల స్వీకరణ కు మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు**

**స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 07 (నినాదం):** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికా రులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎం.పి.టి.సి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎన్నికల నిర్వహణలో సం పూర్ణ మద్దతు ఎం.పీ.డీ.ఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు. ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్ర శాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తిచేయాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన,ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు. మండలాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు,పీ.డి యాక్ట్ కింద అరెస్టైన వారికి,ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని,మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ,ప్రచారాలు అనుమతి లేవని,అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ,సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్,వాహానానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని,ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు.ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.పి.ఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం

# రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మోహన్ పటేల్



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 07(నినాదం):** తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉమ్మడిశెట్టి మోహన్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హైదరాబాదులో తెలంగాణ మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరుకాపు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం సీనియర్ నాయకులు ఉమ్మడిశెట్టి మోహన్ పటేల్ ను మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్,రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ తదితరులకు మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధ్యాత్మిక ప్రధాత వాల్మీకి మహర్షి

**ఆయన జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం**

**ఘనంగా వాల్మీకిమహర్షి జన్మదినోత్సవం**




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 07 (నినాదం):** మానవ సమాజానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన తొలి మహనీయుడు వాల్మీకి మహర్షి అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమనీ వక్తలు కొనియాడారు. మంగళవారం వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జన్మదినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ,ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం,వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు.పట్టణంలో వాల్మీకి ఆలయం లేదని,దాని నిర్మాణం కోసం ఎమ్మెల్యే విజయరమణా రావు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జైశ్రీరామ్ అనే నినాదం భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాల నోట పలికించిన మహోన్నతమైన వ్యక్తి వాల్మీకి మహర్షియేనని అన్నారు. హిందూ బంధువులందరూ ఈ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలాగా జరుపుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జన్మదినోత్సవ వేడుకలను సెలవుదినంగా ప్రకటించి, అధికారికంగా కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సఫాయి కర్మచారి సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి టాంక్ జైదేవ్(లడ్డు),ఖంబక్ ప్రవీణ్,బిడ్లాక్ కిరణ్,టాంక్ సుఖ్ దేవ్, మానుపాటి రవి,చిందలియా రాధే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆప్తుడు

**వైకే ఫౌండేషన్ ప్రతినిధి మద్ది సాయి కిషోర్ గౌడ్**

**32వ సారి రక్తదానం చేసిన మనసున్న మహారాజు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 07 (నినాదం):** ఆపదలో ఆప్తుడు... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎవరికైనాపదలో రక్తం కావాలని సమాచారం అందించడమే ఆలస్యం, మద్ది సాయి కిషోర్ గౌడ్ వెంటనే స్పందించి రక్త దానంచేస్తూ మనసున్న మహా రాజుగా నిలుస్తున్నాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న పేషెంట్ కి ఓ నెగటివ్ రక్తం అవసరం అని వై కే ఫౌండేషన్ కిసమాచారంఇవ్వగానెవెంటనే స్పం దించిన సాయి కిషోర్ గౌడ్ మైత్రి బ్లడ్ బ్యాంక్ లో 32వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకు న్నాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్, అ ధ్యక్షులు విజేందర్ రెడ్డి,సాయికిషోర్ గౌడ్ కికృతజ్ఞ తలు తెలియజేసారు.

# కొత్తూరులో ఘనంగా వాల్మీకి జయంతి



**ధర్మారం అక్టోబర్ 7 (నినాదం):** మండలంలోని కొత్తూరు గ్రామంలో వాల్మీకి బోయ కులస్తుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వాల్మీకి బోయ కమిటీ హాలు వద్ద నుండి కొత్తూరు మెయిన్ రోడ్ అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వాల్మీకి బోయ కమిటీ హాలు వద్ద వాల్మీకి చిత్రం పటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ మాట్లాడుతూ.. కొత్తూరు గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. జిల్లాలోనే వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఎక్కడ నిర్వహించలేదని అన్నారు. వాల్మీకి బోయలు పుట్టుకతోనే ఎస్టీలుగా ఉన్నారని, రాజకీయ కుట్రలో భాగంగానే మన బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడం లేదని అన్నారు. మన కులవృత్తి అయిన వేటను ప్రభుత్వం నిషేదించింది కాబట్టే మనకంటూ ఒక వృత్తి లేకుండా పోయిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా బోయ కులస్తులైన యువత ముందుకు వచ్చి ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ప్రభుత్వంపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు, కుల పెద్దలు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**వీధి వ్యాపారులకు స్కానర్లు పంపిణీ చేసిన కమిషనర్**



**సుల్తానాబాద్, అక్టోబర్ 07(నినాదం):** వీధి వ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ స్పష్టం చేశారు. వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను ఆయనఅందజేశారు మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో లోక కళ్యాణ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందటంలో పోస్ట్ ఆఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పోస్టల్ బ్యాం క్ మేనేజర్ రాజేశ్ మాట్లాడుతూ, పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవనజ్యోతి బీమా, ప్రమాద బీమా, డిజిటల్ లావాదేవీలను వినియోగించుకోమని సూచించారు ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్, ఎస్ . క్రాంతికుమార్ , మెప్మా సి. ఓ స్వరూప, ఆర్‌పిలు అధిక సంఖ్యలో మహిళలు పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్ ,మౌనిక , తిరుపతి స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు.

# మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే విజయరమణరావు





**సుల్తానాబాద్, అక్టోబర్ 7(నినాదం):** మంత్రులు జూపల్లి కృష్ణారావు, అట్లూరి లక్ష్మణ్ కు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పె ద్దపల్లి ఎమ్మెల్యే నివాసానికి రాష్ట్రపర్యాటక, ఎక్సై జ్, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ చేరుకున్నారు. ఎ మ్మెల్యే నివాసంలో కాసేపు సందడి చేశారు. అ నంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్య క్రమాల గురించి, స్థానిక సంస్థల ఎన్నికలపై పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే చర్చించారు.

# కాంగ్రెస్‌లో చేరనున్న కుర్ర సన్నీ



**గోదావరిఖని అక్టోబర్ 07 (నినాదం):** అంతర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కుర్ర సన్నీ త్వరలో కాంగ్రెస్ గూటికి చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలను చూసి, గతంలో బిఆర్ఎస్ పార్టీలో యువకుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన సన్నీ , కాంగ్రెస్ పార్టీలో చేరి యువకుల కోసం అలాగే మండల అభివృద్ధి కోసం తోడ్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.అలాగే ఈ మధ్యకాలంలో తన తండ్రి కూడా కాంగ్రెస్ కండువు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.తను కూడా తండ్రి బాటలో నడిచి కాంగ్రెస్ లో చేరతాడని పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ లో చేరనున్న కుర్ర సన్నీ.....

# పోలికే పహాడ్ విద్యార్థినికి గోల్డ్ మెడల్స్

**అభినందనలు తెలిపిన గ్రామస్తులు**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం):** తండ్రి లేని లోటు.. పేదరికం అడ్డొచ్చిన.. పట్టుదల.. ఆశయం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్న విద్యార్థిని పవిత్ర అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నది. వివరాలలోకి వెళితే...వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన సింగారపు పవిత్రకు ఎంఏ తెలుగు విభాగంలో నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించింది.ఆమెకు యూనివర్సిటీ ఛాన్సర్లు గోల్డ్ మెడల్స్ అందజేసి అభినందించారు. పోలికే పహాడ్ గ్రామానికి చెందిన సింగారపు తిరుపతయ్య, లక్ష్మి దంపతుల కూతురు సింగారపు పవిత్ర హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్డీ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఇదే యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేసి పీహెచ్డీ కోసం ఎంట్రన్స్ పరీక్ష రాయడంతో ఆమెకు స్టేట్ ర్యాంకు సాధించింది. ఇదే యూనివర్సిటీలో పిహెచ్డి సీటు సంపాదించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించిన పవిత్రకు యూనివర్సిటీ ఛాన్సర్లు మంగళవారంరి గోల్డ్ మెడల్స్ అందజేసి అభినందించారు. గ్రామస్తులు పలువురు ఆమెకు అభినం దనలు తెలుపుతున్నారు. భవిష్యత్తులో ఇంకెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహానికి వెండి కిరీటం, మకర తోరణం వితరణ



**సుల్తానాబాద్,అక్టోబర్7 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువగల వెండి కిరీటం, పంచలోహాలతో తయారుచేసినమకర తోరణంపెద్దపల్లి జిల్లా ఐఎన్టీయూ సీ వైస్ ప్రెసిడెంట్ నీరటి శంకర్ అందజేశారు. సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులందరికీ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, శంభు లింగేశ్వర స్వామి దేవాల య కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, పురం హరికి ష న్ రావు, శంభు లింగేశ్వర స్వామి డైరెక్టర్లు పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వా మి దేవాలయ కమిటీ డైరెక్టర్ చొప్పరి సుమన్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, ఉస్తేం రవి, పురం ప్రేమ్ చందర్ రావు కంకణాల ఆశాలు సా యి రి మహేందర్, సిద్ధ తిరుపతి, ఓదెల మల్లి కార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ సామల య మునా హరికృష్ణ , పుర%శీ% రమణ, వేగోళం శ్రీనివాస్ పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, తిరు పతి రెడ్డి, వలస నీలయ్య, ఆగండ్ల శంకర్, నాగ మల్ల ప్రశాంత్, వేగోళం మధుకర్, పూసాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**సుల్తానాబాద్, అక్టోబర్ 07(నినాదం):** పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ సి బ్బందిని హెచ్చరించారు. మంగళవారం సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని 3వ వార్డులో పారిశు ధ్య పనులన ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ,పారిశుద్ధ్యం మెరు గుపడేలా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకో వాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే వార్డుల వెంట స్వచ్ఛ ఆటో ట్రాలీల ద్వారా తడి పొడి చెత్తను వేరుచేసి అందించాలని ,రోడ్లపై చెత్తను పడ వేసే వారికి జరిమానా తప్పద ని , స్వచ్ఛ సుల్తానాబాద్ కి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ శాని టేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో**

# కుమురం భీమ్ వర్ధంతి



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 7:** కాగజ్ నగర్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లోని డాడానగర్ క్రాస్ రోడ్ వద్ద కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. కుమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ఆశయాలని కొనసాగించాలని ఆయన కోరుకున్న భూమి పైన హక్కులు గిరిజనలందరికీ కల్పించాలని, అటవీ హక్కు చట్టాన్ని సంరక్షించాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, విద్యతో పాటు సరియగు వైద్యం అందించాలని కోరినారు. ఈ వర్ధంతి సభ కు అధ్యక్ష కార్యదర్శులు జయదేవ అబ్రహం శివప్రసాద, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శివాలయంలో కోజాగరి పౌర్ణమి వేడుకలు

**పాయసంలో చంద్రుని ప్రతి బింబాన్ని దర్శించుకున్న భక్తులు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 07 (నినాదం):** కోజగరి పౌర్ణమి సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రం లోని పురాతన శివాలయం, వేణుగోపాల స్వామి దేవాల యంలోని సాంబశివ దేవా ల యం లో భక్తులు సోమవారం అర్ధ రాత్రి 12 తర్వా త పాయసంలో చంద్రున్ని ప్రతి బింబాన్ని దర్శిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వల్ల కొండ రమేష్, మహేష్, రమేష్ శర్మ, సాయి ప్రణవ్ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీ ర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, సీని యర్ జర్నలిస్ట్ సాదుల సుగుణాకర్, సామల హ రికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, తోపాటు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ జయంతి, వర్ధంతికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సెలవు ప్రకటించాలి

**పభుత్వంపై తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య అల్టిమేటం**



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినా దం):** ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు కొమరం భీమ్ జయంతి మరియు వర్ధంతి రోజులను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరిగా సెలవు దినాలుగా ప్రకటించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా, తుడుం దెబ్బ జిల్లా కమిటీ నాయకులు నిర్మల్ పట్టణంలోని కొమురం భీం విగ్రహాలకు, డిటిడిఓ కార్యాలయంలోని చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకగారి భూమయ్య, కొమరం భీమ్ పోరాటం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాగిందని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన, స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని, ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని కొనియా డారు. కొమరం భీమ్ ఆశయాలను గౌరవిస్తూ, ప్రభుత్వం ఈ మహనీయుడి జయం తి, వర్ధంతి వేడుకలను అధికారికంగా కలెక్టరే ట్లలో నిర్వహిం చాలని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక, ఆదివాసి జిల్లాల్లో వేడుకల నిర్వహణ కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినంగా మిగిలిపోకూడదని, గిరిజనుల హక్కుల పరిరక్షణకు పాలకులు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసి మ్యూజియం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. కొమరం భీమ్ ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం త్వరలోనే ఒక పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వెంకగారి భూమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడుసం గోవర్ధన్, ఆదివాసి నాయకులు మంద మల్లేష్, సూరపు సాయన్న, బోసాని రాజేశ్వర్, రాజుల నారాయణ, అజ్మల్ సాయినాథ్, అత్రం రాజు, తొడుసం శంభు చెంచు రామకృష్ణ, సూరపు భోజన్న, సాకి నరసయ్య, జుగునాక సౌజన్య, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

**జిల్లా పోలీసు కార్యాలయంలో**

# వాల్మీకి జయంతి వేడుకలు



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 7 ( నినాదం) :** పవిత్ర రామాయణ మహాకవ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ అవుతుందని అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను ప్రతిఒక్కరు తమ జీవితంలో ఆచరించాలని తెలిపారు. ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ ఓ యూనస్ అలీ, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ఐలు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌటాలలో కొమురం భీం వర్ధంతి వేడుకలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 07(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో మంగళవారం కొమురం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌటాల మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అస్తిత్వం,ఆత్మగౌరవం కోసం గెరిల్లా యుద్ధాన్ని నడిపి, జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసులందరినీ ఏకం చేసి, పశువుల కాపరులపై సుంకం విధించిన అసఫ్ జాహీ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెట్టిన గిరిజనోద్యమ యోధుడు కొమురం భీమ్ అని కొనియాడారు.అస్తిత్వం ఆత్మగౌరవం కోసం కొమురం భీమ్ స్ఫూర్తితో కొట్లాడి మన హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.మన భూములు లాక్కుంటూ, మన గిరిజన బిడ్డలను జైలుకు పంపుతూ, మన ఆడబిడ్డలపై అటవీ అధికారులతో దాడులు చేయిస్తూ, మన ఆదివాసుల పేరుతో భూములను ఆక్రమించి, దోచుకునే దొంగల భరతం పట్టాలన్నారు.ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలంటే తిరిగి తెలంగాణలో కేసీ ఆర్ పాలన రావాలన్నారు. అనంతరం నదీమాబాద్ మరియు తలోడి గ్రామాల్లో జరిగిన వర్షవాస్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.బిఆర్ఎస్ నాయకులు బసార్కర్ విశ్వనాథ్, నాందేవ్, నవీన్, సలీం పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం):** గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీం అని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గేడం నాగేష్ కొనియాడారు. మంగళవారం కొమురం భీం వర్ధంతి సందర్భంగా కెరమెరి మండలం జోడేఘాట్‌లో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబుతో కలిసి ఎంపీ నాగేష్ కొముురం భీం విగ్రహాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసుల హక్కులను కాపాడడానికి, నిజాం నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీం మనందరికీ పూజనీయు డని, ఆరాధ్య దైవం అని అన్నారు. కొమురం భీం ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం మనవడు కొమురం సోనే రావు, భాజపా సీనియర్ నాయ కులు, మాజీ జడ్పీటీసీ అరిగేల నాగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట్నాక విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లులకు 'అమృత' హస్తం..

**నీట్ లో మెరిసిన పేదింటి బిడ్డలు..**
**ఎంబీబీఎస్ చదువుకు అమృత హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు చేయూత**
**హాస్పిటల్ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఇద్దరు వైద్య విద్యార్థులకు రూ.25వేలు అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం) :** ఓ పక్క పేదరికం వెంటాడుతున్నా... మొక్కవోని పట్టుదల వారిది. తమ తల్లిదండ్రుల కష్టాలు తీర్చాలని.. ఎంతో మంది నిరుపేదలకు తమ వంతు సేవ చేయాలన్న లక్ష్యంతో కఠోర అకుంఠిత దీక్షతో చదివారు. చివరికి నీట్ పరీక్షలో మెరిసి వైద్య కళశాలల్లో సీటు సాధించారు. వారి ప్రతిభను గుర్తించి.. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని ఉన్నత చదువులకు కొత్తగూడెం పట్టణ పరిధి లోని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబూరావు చేయూత అందించారు. హాస్పిటల్ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఇరువురి వైద్య విద్యార్థులకు రూ.25వేలు ఆర్థిక సాయం చేసి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల బాబు, వసంత దంప దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. డైలీ పనిచేస్తేనే వీరికి పూట గడిచేది. తన పడ్డ కష్టాన్ని పిల్లలకు తెలియకుండా ఉన్నత చదువులు చదివించాలని లక్ష్యంతో ఇద్దరు ఎంతో శ్రమించి వారిని చదివిస్తున్నారు. అమ్మానాన్న కలలను నిజం చేయాలన్న లక్ష్యంతో గొడ్ల సంధ్యారాణి ఎంతో శ్రమించి చదువుల రాణిస్తూ నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కళాశాలలో సీటు దక్కించుకుంది. ఈ విషయం తెలుసుకున్న అమృత హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు సంధ్యారాణి చదువుల నిమిత్తం 15000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన మేడి రాములు కుమార్తె, మరోవైద్య విద్యార్థి మేడి నాగేశ్వరి మీ ఇంట్లో మెరిసి 2000 ర్యాంక్ సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో సీటు దక్కించుకుంది. ఆమె ప్రతిభను గుర్తించి డాక్టర్ బాబురావు 10 వేల రూపాయలు అందజేశారు. ఈ సాయాన్ని ప్రముఖ అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ జయ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురి విద్యార్థులు మాట్లాడుతూ.. మా కష్టాన్ని గుర్తించి ప్రతిభను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మా పై చదువులకు ఆర్థిక సాయం అందజేసిన అమృత హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ బాబురావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సాయం ద్వారా మరింత ఉన్నత చదువులు చదువుకొని పవిత్ర వైద్యులుగా సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు డాక్టర్ బాబురావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్, ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ జె. మౌనిక, డాక్టర్ దీపన్ రాజ్, సీనియర్ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ రాహుల్ పాటిబండ్ల, ఆస్పత్రి సిబ్బంది రాహుల్, సాయి, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏడో వార్షికోత్సవం..

అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హాస్పిటల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ జయ కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రణాళిక ప్రకారం ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి

**రాజన్న ఆలయ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష**
**భీమేశ్వరాలయంలో అభివృద్ధి పనుల పరిశీలన**



**వేములవాడ, అక్టోబర్ 07 (నినాదం) :** తెలంగాణలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

**భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతో పాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్‌బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్‌బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్, ఆలయ ఈ ఈ రాజేష్ , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ల కై సీఎంను కలిసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం) :** కొత్త రిజర్వాయర్ల ఏర్పాటుపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మంగళవారం ఆయన సీఎంతో సమావేశమయ్యారు. గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్–2 రిజర్వాయర్, ఘనప సముద్రం రిజర్వాయర్ ల్యాండ్ ఎక్స్‌వేషన్ నిధుల మంజూరు గురించి సీఎంతో ఎమ్మెల్యే చర్చించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే పలు రిజర్వాయర్లపై సుదీర్ఘంగా చర్చించారు. గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్–2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజకవర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సాగునీటి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తెచ్చారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఘణపురం మండలంలోని ఘనప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరడంతో స్పందించిన సీఎం వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయనున్నట్లు చెప్పారని ఆయన వివరించారు. వనపర్తి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సేవా మార్గం చూపిన మహనీయుడు వాల్మీకి మహర్షి



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం) :** సమా జానికి సత్యం, సేవా మార్గాలను చూపిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని, ఆయన చూపిన ధర్మ మార్గంలో అందరం నడుద్దామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సమాజానికి ఆదర్శమైన రామాయణం రచించిన వాల్మీకి మహర్షి మహనీయుడని అన్నారు. సంస్కృత సాహిత్యంలో అయన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఏవో సుధాకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశావహుల నుండి దరఖాస్తుల స్వీకరణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం) :** చుంచుపల్లి మండలం ధన్బాద్, రుద్రంపూర్, పెనగడప, రాంపురం, అంబేద్కర్ నగర్ తదితర పంచాయతీల్లోఎంపిటిసి, జడ్పిటిసి, పంచాయతీ ప్రెసిడెంట్ తదితరులు పోటీ చేసే అభ్యర్థులు దగ్గర అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఓకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, నాగరాజు, కర్ణ, పల్లపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ



**తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్**

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్–రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.

# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా






రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు




తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷–లాట్‌ఫార్మ్‌కి రావ డం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారస త్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచి త్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

# రతితో ప్రేమలో పడేందుకు సిద్ధంగా ఉండండి

## రుహాని శర్మ



యంగ్ హీరో కవిన్ విభిన్న కథలు ఎంచుకుంటూ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ఇటీవల 'కిస్' అంటూ లవ్ చిత్రంతో వచ్చి ప్రేక్షకులను అలరించాడు. కానీ హిట్ అందుకోలేకపో యాడు. ప్రస్తుతం కవిన్ 'మాస్క్' మూవీ పనులో ఫుల్ బిజీ అయిపోయాడు. ఈ సినిమాకు వి.కర్ణన్ అశోక్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ, బ్లాక్ మద్రాస్ ఫిలిమ్స్ బ్యానర్స్‌పై ఎస్పీ చొక్కలింగం, వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఇందులో కవిన్ సరసన ఆండ్రియా జెరెమియా రుహాని శర్మ హీరోయిన్లుగా నటిస్తుండగా.. కార్లీ, బాల శరవణన్, విజె అర్చన చందోక్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'మాస్క్' అక్టోబర్ 31నథియేటర్స్‌లో విడుదల కానుంది. దీంతో చిత్ర బృందం మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేశారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్‌ను విజయ్ సేతుపతి చేతుల మీదుగా లాంచ్ చేయించారు. ఈ విషయాన్ని తెలుపుతూ రుహాని శర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "రతి ప్రపంచం లోకి అనుమతిస్తున్నాను. హృదయం నుంచి నేరుగా ఒక భాగం. ఆమెను కలవడానికి, అనుభూతి చెందడానికి సిద్ధంగా ఉండండి. మీరు రతితో ప్రేమలో పడటాన్ని చూసేందుకు నేను వేచి ఉండలేకపోతున్నాను" అనే క్యాప్షన్ జత చేసింది. రుహానీ శర్మ కోలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తుండటంపై.. వెల్‌కమ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతురు తేజశ్విని



టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు. ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు. కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్వని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహ నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా సబ్జెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787